ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 18, నవంబర్ 2023 | 16 పేజీలు




## ఘనంగా నాగుల చవితి వేడుకలు

వివరాలు లోపలి పేజీల్లో...



# దొరల పాలనకు.. తెలంగాణ ప్రజలకు మధ్య..

# పోరాటం



- కాంగ్రెస్ తుఫాన్‌లో కేసీఆర్ కొట్టుకుపోవడం ఖాయం
- నరేంద్రమోడీ, కేసీఆర్‌లది అన్నదమ్ముల సంబంధం
- ఒకరి దోపిడికి ఒకరు సహకరిస్తున్నారు
- కాంగ్రెస్ 6 గ్యారంటీలకు నాదే హామీ
- డబ్బులున్న మంత్రిత్వ శాఖలన్నీ కేసీఆర్ కుటుంబానివే
- కాళేశ్వరంతో రూ.లక్ష కోట్ల దోపిడి జరిగింది
- మణుగూరు రోడ్ షోలో ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ

వివరాలు 2లో..

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, నవంబర్ 17 :**

ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు దొరల పాలనకు ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న పోరుగా ఏఐసీసీ జాతీయ నాయకలు, ఎంపీ రాహుల్ గాంధీ అభివర్ణించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రోడ్ షోలో ఎంపీ రాహుల్ గాంధీ పాల్గొన్నారు. శుక్రవారం ఢిల్లీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్ గాంధీ అక్కడి నుండి హెలికాప్టర్ ద్వారా పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిఫ్యాడ్‌కు మధ్యాహ్నం 12:30 గంటలకు చేరుకున్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కాన్వాయ్‌లో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహిస్తున్న రోడ్ షో వేదికకు చేరుకున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వేదికపై వేలాదిగా హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

## ప్రతి ఓటరుకు సమాచార స్వీప్‌లు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి

-రిటర్నింగ్ ఆఫీసర్ ఆదర్శ్ సురభి



2లో..



ఒకరి మృతి పలువురికి గాయాలు

9వ పేజీలో...

## రాహుల్ గాంధీ మీటింగ్‌కు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా

## ప్రజాస్వామ్యం పరిరక్షణకు యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

-స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన

16వ పేజీలో...

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల భద్రత పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



## జిల్లాకు చేరుకున్న అదనపు బ్యాలెట్ యూనిట్లు



16వ పేజీలో...

**ఖమ్మం,నవంబర్ 17, ప్రభాతవార్త :**

ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అదనపు బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు శుక్రవారం చేరుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్పీ కాంప్లెక్స్‌లోని ఈవిఎం గోడౌన్ వద్ద అదనపు బ్యాలెట్ యూనిట్లని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కంటెయినర్ నుండి తీసి, గోడౌన్‌లో భద్రపరిచారు.

# దొరల పాలనకు తెలంగాణ ప్రజల మధ్య పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దించే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం జై కాంగ్రెస్ నినాదాలతో చేతి గుర్తు కార్యకర్తలు చేస్తున్న ప్రచారంతో పెను తుఫాను రాబోతుందని, కాంగ్రెస్ తుఫాన్ కేసీఆర్, ఆయన పార్టీ కొట్టుకుపోవడం ఖాయమని రాహుల్ గాంధీ జ్యోస్యం చెప్పారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే తరుణం ఇదే అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంతో తనకున్న సంబంధం రాజకీయ సంబంధం కాదని రక్త సంబంధం అని రాహుల్ గాంధీ నోట ప్రసంగం మొదలు కాగానే జై కాంగ్రెస్ అనే నినాదాలు మిన్నంటాయి. తానే కాదు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీలతో విడదీయరాని బంధం తెలంగాణాది అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ ఒక్కటే కాదని రాష్ట్రంలోని యువశక్తి త్యాగంతో తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా దోపిడికి గురైందని ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏం చేసిందని ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌ను ప్రశ్నిస్తున్నారని అందుకు సరైన సమాధానాలు మా దగ్గర ఉన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాఠాలు నేర్చుకున్న బడి కట్టించినది కాంగ్రెస్సే అని నేడు తెలంగాణలో కేసీఆర్ నడుస్తున్న రోడ్లు నిర్మించినది కూడా కాంగ్రెస్సే అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు భిన్నంగా నూతన రాష్ట్రంలో ఏర్పడ్డ కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక మూలాలు అధికంగా ఉన్న మంత్రిత్వ శాఖలన్ని తమ కుటుంబ గుప్పిట్లోనే పెట్టుకుని తెలంగాణను అందినకాడికి దోచుకున్నాడని రాహుల్ గాంధీ ఆరోపించారు. తెలంగాణ ప్రజలు ప్రజల తెలంగాణ కోసం కళలు కంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ తెలంగాణ కల మాత్రమే గన్నారని ఆయన ఎద్దేవ చేశారు. ప్రతి పనిలోనూ ముఖ్యమంత్రి కేసీఆర్ తనదైన శైలిలో అవినీతితో అక్రమ సంపాదనకు మార్గాలు వేసుకున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తాను స్వయంగా పరిశీలించానని ఈ ప్రాజెకుట పేరుతో అక్షరాల రూ.లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం లూటీ చేసిందని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ దోపిడిపై యావత్ తెలంగాణ ఇప్పటికే మేలుకుందని తాను భావిస్తున్నానన్నారు. ఏఏ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తాను ప్రమాణస్వీకారానికి ముందే ప్రజా ధనం వినియోగంలో స్పష్టమైన దిశానిర్ధేశం చేస్తానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో దోచుకున్న లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ప్రజల ఖాతాల్లోకి మళ్లించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ధరణి పేరుతో భూముల కంప్యూటరీకరణ అనే బూచీ చూపి రాష్ట్రంలోని వేలాది ఎకరాల భూములను కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు కూడబెట్టుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోడీ, కేసీఆర్‌లది అన్నదమ్ముల బంధంగా పేర్కొన్న రాహుల్ ఈ ఇద్దరి పాలన ఒకరి దోపిడికి మరొకరు మద్దతుగా ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. ధరణి ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20లక్షల మంది రైతులు భూ యాజమాన్యం హక్కులు కోల్పోయి దారుణమైన స్థితిలోకి నెట్టవేయబడ్డారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన వస్తే తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా ఏ మహిళ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన ఉచిత రవాణకు మార్గదర్శకాలు విడుదల అవుతాయన్నారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో తాము ఇచ్చిన ఈ హామీ నెరవేర్చి చూపామన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తాము ప్రకటించిన 6 గ్యారంటీలను గ్యారంటీగా అమలు చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు ఈ వేదిక సాక్షిగా వాగ్ధానం చేస్తున్నానని అన్నారు. రూ.1200 వెచ్చిస్తున్న గ్యాస్ సిలిండర్ భారాన్ని కేవలం రూ.500లతో తీర్చబోతున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూం పేరుతో తాము దగా చేయబోమని పక్కా ఇళ్లు కట్టుకునే ప్రతి పేదవాడికి రూ.5లక్షలు ఇంధిరమ్మ ఇళ్లు పేరిట లబ్ధిచేకూరుతుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోతుందన్నారు. ప్రతి మహిళలకు గృహ అవసరాలు తీర్చుకోవడం కోసం రూ.2500 మహాలక్ష్మీ పథకం లబ్ధి చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇవే కాక రైతు భరోసా పేరిట ప్రతి రైతుకు రూ.15వేలు యేడాదికి ఎకరాకు పెట్టుబడి అందుతుందని, వ్యవసాయ కూలీలకు రూ.12వేలతోపాటు వరి పంటకు రూ.500 బోనస్ అందుతుందని రాహుల్ గాంధీ తమ విధానాలను ప్రజలకు వివరించారు. 24 గంటల కరెంటు ప్రకటన ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి మాత్రమే వర్తిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా 24 గంటల కరంటు అందడం లేదని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనపై వ్యంగ్యాస్త్రాలు వదిలారు. ఏజెన్సీ ప్రాంతంలో బడగు, బలహీనులకు సంక్షేమం అందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న రాహుల్ గాంధీ పినపాక నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, కేసీ వేణుగోపాల్, టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్ట విజయ్‌గాంధీ, పొలెబోయిన శ్రీవాణి, కాటిబోయిన నాగేశ్వరరావు, పీరినాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, కేవీరావు, పుచ్చకాయల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు వినియోగంలో యువత సత్తాచాటాలి

మహబూబాబాద్, నవంబర్17, ప్రభాతవార్త




ఓటుహక్కు వినియోగించుకోవడంలో యువత ప్రతిభ కనబర్చి 100శాతం నమోదు చేసి సత్తా చాటాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఓటర్ల అవగాహన చైతన్య కార్యక్రమాన్ని పురస్క రించుకొని పలు క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో అంతకంటే ఓటుహక్కు వినియోగించుకోవడం బాధ్యతతో కూడు కుందన్నారు. సమాజ చైతన్యానికి, నవ సమాజ పునర్నిర్మాణంకు ఓటుహక్కు వినియోగించుకోవడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలియని వారందరికి చెప్పాలని 100శాతం ఓటుహక్కు వినియోగించుకునేలా యువత బాధ్యత తీసుకోవాలన్నారు. యువతతో ప్రజా స్వామ్యం కాపాడుతామని నిస్వార్థంగా ఈ మహా యజ్ఞంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్‌కుమార్, యువత తదితరులు పాల్గొన్నారు.

## హోం ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, నవంబర్17, ప్రభాతవార్త

త్వరలో జరుగనున్న శాసనభ ఎన్నికలకు హోం ఓటింగ్‌కు ధర ఖాస్తు చేసుకున్న వయో వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఈ అవ కాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని డోర్నకల్ శాసనభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని మరిపెడ మండలంలో 120, చిన్నగూడూరులో 48, నర్సింహులపేట మండలంలో 37, దంతాలపల్లిలో 67ఓటర్లు ఈనెల 23న, డోర్నకల్‌లో 59, కురవిలో 164, సీరోలులో 31ఓటర్లు ఈ నెల 24న తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 15మంది ఓటర్లకు ఒక రూట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల అధికారులు సకాంలో ఓట్లు వేసి సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సైదులు, సిఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాజులగట్టు గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని గాజుల గట్టు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని తహసిల్దార్ అశోక్ కుమార్ శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర చెల్లించే కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తరలించి లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ రవీందర్, సిబ్బంది, విఓ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రతి ఓటరుకు సమాచార స్లీప్‌లు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి

-రిటర్నింగ్ ఆఫీసర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:

112-ఖమ్మం నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఓటరుకు ఓటరు సమాచార స్లీప్‌లు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రిటర్నింగ్ ఆఫీసర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఖమ్మం ఎన్‌టీఆర్ సర్కిల్ బ్యాంక్ కాలనీ, రోటరీ నగర్, పరిసర ప్రాంతాల్లో ఓటరు సమాచార స్లీప్‌లు పంపిణీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటరు స్లిప్‌లో పోలింగ్ బూత్ పేరు, క్రమసంఖ్య, పార్ట్ వివరాలు ఉంటాయన్నారు. ఓటరు సమాచార స్లిప్‌లో గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్‌తో పాటు, ఓటరు గైడ్, సివిజిల్ యాప్‌పై రూపొందిన కరపత్రాన్ని ఇవ్వాలన్నారు. ఎవరి ఓటరు స్లిప్‌లు వారికే ఇవ్వాలని, రశీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు వేసే విధానం, నైతికతతో, స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ యాప్ గురించి అవగాహన కల్పించి, యాప్ డౌన్లోడ్ చేసుకునులా చైతన్యం తేవాలన్నారు. డబ్బు, మద్యం ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ఓటు హక్కును న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈనెల 30న పోలింగ్ తేదీ నాడు జరిగే పోలింగ్ ప్రతి ఓటరు ఓటు వేయాలని ఆర్ఓ తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్‌లు

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 17 - ప్రభాతవార్త:



మండలంలోని ము గ్గురు కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు వనమా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతా రాంపురం సర్పంచ్ జర్పుల లాలు, వేపల గడ్డ సర్పంచ్ సేవా జ్యోతి, లాలుతండా సర్పంచ్ గంగా శ్రీను కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి వనమా వెంకటేశ్వరరావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం లిమిటెడ్ బూర్గంపహాడ్ పరిధిలో గల సంజీవరెడ్డి పాలెం, లక్ష్మీపురం, మొరంపల్లి బంజర్, సోంపల్లి, నాగినేని ప్రోలు, ఇరవెండి, కృష్ణసాగర్‌లో ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు మాట్లాడుతూ.. రైతులందరూ తమ యొక్క ధాన్యమును ఆరబెట్టుకొని ఎఫ్ఏక్యూ ప్రకారము కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి ప్రభుత్వము వారు ప్రకటించిన మద్దతు ధరను పొందగలరని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడీఏ బీ.తాతారావు, మండలల అగ్రికల్చర్ ఆఫీసర్ కర్పూరపు అనిల్ కుమార్, ఏఈఓలు జెడిఏ ప్రసాద్, వైష్ణవి, పవన్, సంఘ సెక్రటరీ బివి ప్రసాద్, సంఘ సిబ్బంది, మరొకొందరు రైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

చింతకాని,నవంబర్ 17, ప్రభాతవార్త :
మండల పరిధిలో చిన్న మండవ మునేప్పరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2ట్రాక్టర్లను చింతకాని ఎస్సై రాజేందర్ సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏలాంటి అనుమతులు లేకుండా తహశీల్దార్ ఆఫీస్ నుండి కోపెళ్ళు లేకుండా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. రోజు వారి మెరుపు దాడుల్లో



భాగంగా బోనకల్ ఖమ్మం ప్రధాన రహదారిలో జగనాధపురం సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ట్రాక్టర్లు పట్టుకోవడం జరిగిందన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వీరిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇకపై ఎవరైనా సరే అక్రమంగా ఇసుక తరలించి లా అండ్ ఆర్డర్‌కి అధిగమిస్తే బైండోవర్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### రేపాకులకు తమ్మినేని నివాళి



తిరుమలాయపాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త :
మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ శివారు పాపాయిగూడెం గ్రామానికి చెందిన రేపాకుల రాజు గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వార్త తెలుసుకుని పాపాయిగూడెం గ్రామం చేరుకొని రాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. తమ్మినేని మాట్లాడుతూ.... రాజు చిన్నతనంలోనే మృతి చెందటం కుటుంబానికి తీరని లోటని అన్నారు. సీపీఎం పార్టీ ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని రాజు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ కార్యదర్శి కొమ్ము శ్రీను, మండల నాయకులు రేపాకుల వెంకన్న, పప్పుల ప్రసాద్, నాగటి సురేష్, గ్రామ శాఖ కార్యదర్శి సొంటి వెంకటేశ్వర్లు, పిండిప్రోలు గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్, దొండేటి నిర్మలరావు, జాల ఉమేష్, పప్పుల చిన్న ఉపేందర్, జాల మోహన్‌రావు, పిడతల సురేష్, నివాళులర్పించారు.

### సీపీఐ నాయకుడు పెద్ద నాగయ్య మృతి

చింతకాని, నవంబర్ 17, ప్రభాతవార్త :



మండల పరిధిలో పొద్దుటూరు గ్రామానికి చెందిన గుర్రం పెద్ద నాగయ్య (80) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా నాయకులు జితేందర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ఆయన మృతదేహానికి సీపీఎం మండల కమిటీ ఎజెండా కప్పి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. నాగయ్య బ్రతికినంత కాలం పార్టీకి సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశాడని పొద్దుటూరు గ్రామంలో పార్టీని మొదటి స్థానంలో నిలిపారని అలాంటి నాగయ్య మన మధ్యన లేకపోవడం చాలా బాధకరమన్నారు. అలాంటి ఉద్యమ నాయకుల్ని కోల్పోవడం గ్రామంలో ప్రతి కార్యకర్తకు ఒక లోటుగా భావిస్తున్నామన్నారు. . గ్రామంలో సీపీఐ పార్టీ మరింత బలపడినప్పుడే నాగయ్య ఆత్మశాంతి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రవీంద్రబాబు, పావులూరు మల్లికార్జున్, సీపీఐ మండల కార్యదర్శి తాళ్ళపల్లి అజయ్, ప్రొద్దుటూరు సీపీఐ గ్రామ కార్యదర్శి పెంట్యాల పుల్లయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పాపినేని రంగారావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పెంట్యాల చలమయ్య, గుర్రం మంగయ్య, తూములూరి రంగయ్య, పలువురు నివాళులర్పించారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

తిప్పర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త:
శుక్రవారం ఉదయం మృతుడు బుగత అనిల్ తండ్రి జగన్నాథం అనునతడు హైద్రాబాద్ నుండి ఒంగోలుకు తన యొక్క యమహా బైక్ నెంబర్ టిఎస్ 08 జెపి 2683 గల దానిపై సర్టిఫికేట్లు తీసుకురావడం గురించి వెళ్తూ ఉదయం సుమారు 7.20 నిమిషాల సమయంలో తిప్పర్తి గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా వచ్చేసరికి అదే సమయంలో మిర్యాలగూడ వైపు నుండి వస్తున్న లారీ నెంబర్ యంహెచ్ 04జిఆర్2003 అయిన రిజ్వాన్‌ఖాన్ అతివేగంగా అజాగ్రత్తగా తన లారీని నడిపి ఎదురుగా వస్తున్న మృతుడి బైక్‌ను ఢీకొట్టడంతో మృతుడి కాళ్ళకు చేతులకు ప్రక్కటెముకలు విరిగి అక్కడికక్కడే చనిపోయాడు అని తండ్రి బుగతా జగన్నాథం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిప్పర్తి ఎస్ఐ ఎన్‌ధర్మ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మృతుడు నివాసం అంబేద్కర్ నగర్ దమ్మాయిగూడెం సికింద్రబాద్ హైద్రాబాద్ చెందిన వ్యక్తి.

## వికలాంగుల బస్‌పాస్ మేళా

చండూరు,17నవంబర్,ప్రభాతవార్త:
టిఎస్ ఆర్టీసి నల్లగొండ డిపోవారి ఆధ్వర్యంలో ఈ నెల 18 శనివారం ఉదయం వికలాంగుల బస్‌పాస్ మేళా చండూరు బస్‌స్టాండ్ వద్ద నిర్వహించ నున్న ఆర్టీసి వారు తెలిపారు. 4వేల రూపాయల పెన్షన్ పొందేవారు తమ సదరం సర్టిఫికెటేల జీరాక్స్‌లు, ఆధార్ జీరాక్స్ ,ఒక ఫోటో, 50 రూపాయలతో స్థానిక బస్టాండ్ పాయింట్ వద్దకు రావాలని వారు కోరారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## 10 లీటర్ల నాటుసారా పట్టివేత

కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త
మండల పరిధిలోని ఆంగోతు తండా గ్రామపంచాయతీకి చెందిన మహిళ ఆంగోతు హంజ భర్త బిచ్చ శుక్రవారం నాడు 10 లీటర్ల నాటుసారాను కొండమల్లేపల్లికి తరలిస్తుండగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద పోలీసులు తనిఖీ చేసి నాటుసారాను సీజ్ చేసి సదరు మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌పోటీలకు ఎంపికైన మైనార్టీ గురుకుల విద్యార్థులు




దేవరకొండ,17నవంబర్,ప్రభాతవార్త:
రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌పోటీలకు దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14నుండి రామావత్ అరుణ్, అండర్ 17 కె.యశ్వంత్ , వి.చరణ్‌లు త్వరలో జరిగే తెలంగాణ స్టేట్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువున్న వీరు ఈ నెల 15న నడిగూడెం స్టేడియంలో ఫుట్‌బాల్ స్టేట్ లెవెల్ జట్టుకు సంబందించి ఎంపికలు జరగగా, అందులో వీరు సెలక్ట్ అయ్యారు.మొత్తం 18మంది ఎంపికకాగా,అందులో దేవరకొండ మండలం మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న రామావత్ అరుణ్, కె.యశ్వంత్ , వి.చరణ్ ,పి అక్షయ్ కృష్ణలు ఉన్నారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల కోచ్ సంతోష్, ప్రిన్సిపాల్ సాదిక్ అలీ, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబరచాలని కోరారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం



మునగాల ప్రభాతవార్త:
శుక్రవారం మునగాల మండలం తాడువాయి గ్రామంలో కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ మాజీ జెడ్పీటిసి కోల ఉపేందర్‌రావు గ్రామ సర్పంచ్ లోడంగి సంజీవ



ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ని మూడోసారి సీఎం చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్‌ని కోదాడ ఎమ్మెల్యేగా గెలిపించాలని, ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల తాడువాయి సొసైటీ చైర్మన్లు కందిమడ సత్యనారాయణ, తొగరి సీతారాములు, సోమపంగు సైదులు, తాడువాయి గ్రామ మాజీ సర్పంచ్ లాక్యా నాయక్, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కోలా ఆంజనేయులు, యువత అధ్యక్షుడు కోట వెంకన్న, మాతంగి వెంకటేశ్వర్లు, దేశగాని పాపయ్య, కోట వెంకటయ్య, సోమపంగు గోపి, వంశీ, లోడంజి నరేష్, కోల జోగయ్య, పేరాల వెంకన్న, ములుగురి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి



అనంతగిరి ప్రభాతవార్త:
మండలంలోని ఓటర్లంతా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అనంతగిరి ఎస్ఐ అనిల్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు ప్రతి పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో నమోదయే కేసులు చాలా తీవ్రతను కలిగి ఉంటాయని, అలాంటి కేసులు నమోదు కాకుండా సహకరించాలని అన్నారు.


**ANNEXURE-47**
**FORAMATS C-1 TO C-8 and CA**
**FORMAT C-1**
*(for Candidate to Publish in Newspapers, TV)*

**Declaration about Criminal Cases:-**
(As per the Judgement Dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).
Name and address of candidate:
Name of Political Party: **BHARAT RASHTRA SAMITHI**
*(Independent candidates should write "Independent" here)*
Name of the Election: **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY**
Name of the Constituency: **115-WYRA (ST)**
I, **BANOTH MADANLAL** (Name of Candidate), a candidate for the above mentioned Election declare for Public Information the following details about my Criminal antecedents.

**(A) Pending criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case(S) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Addl. Metropolitan Magistrate Medchal Malkajgiri | PRC-0000246/2022 | | 417, 420, 506, 406 201 R/W 34 of IPC |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of Court & date (s) of order(S) | Description of office(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | | - NA- | |

In the case of election to Council of States of election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.
**Note:**
1. The Particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspaper shall be published in font size of at least 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a Candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.
5. The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned. (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

**This may be Published in Newspapers and TV from the day following the last date for wihtdrawal of candidature and up to two days before the date of poll.**




## పర్ణశాలలో హరీష్‌రావు సోదరుడు పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు సోదరుడు బీఆర్ఎస్ పార్టీ అడ్వైజరీకమిటీ చైర్మన్ తన్నీరు మహేష్‌రావు శుక్రవారం సాయంత్రం సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో స్వామివారికి పూజలు



నిర్వహించారు. ముందుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రైతు నాయకుడు చిన్నబండిరేవు గ్రామానికి చెందిన సాగి శ్రీనివాసరాజు స్వగృహంలో శ్రీనివాసరాజును కలిసి భద్రాచలం నియోజకవర్గ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి వద్ద గోదావరి నదిపై ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తే ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ రైతులకు జరిగే మేలుపై హరీష్‌రావు సోదరుడు మహేష్‌రావుకు సాగి శ్రీనివాసరాజు వివరించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పుట్టల వద్ద శుక్రవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు ఉదయాన్నే పుణ్యస్నానాలు ఆచరించి గ్రామ సమీపాల్లో ఉన్న పుట్టల వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని నాగేంద్రుడిని వేడుకున్నారు. చుట్టలో పాలు, ప్రసాదాలు, గుడ్లను వేసి నాగేంద్రునికి మొక్కుకున్నారు. మండల పరిధిలోని దుమ్ముగూడెం, లక్ష్మీనగరం, బండిరేవు, పర్ణశాల, నడికుడి, సీతారాంపురం తదితర గ్రామాల్లో దేవాలయాల్లో కూడా భక్తులు పూజలు నిర్వహించారు.

# గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**హాజరైన డిఈఓ జి.పాణిని, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ జిల్లా చైర్మన్ మొగుళ్ల భద్రయ్య**

ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :

గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షులు బానోతు దేవ్‌సింగ్ అధ్యక్షతన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ట సిద్ధార్థ యోగ విద్యాలయం డాక్టర్ రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మరియు తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం



సహకారంతో జిల్లా స్థాయిలో మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ములుగు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా జిల్లా స్థాయి పోటలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉపన్యాసం విభాగంలో జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ కు చెందిన జయశ్రీ ప్రథమ బహుమతి, టిఎస్ఎంఎస్ బండారుపల్లి కి చెందిన ఎం. వేదాంత కృష్ణ ద్వితీయ బహుమతి, కేజీబివి కన్నాయిగూడెం కు చెందిన బి. వైష్ణవి తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, జిల్లా చైర్మన్ మొగుళ్ల భద్రయ్య, డిసిబి సెక్రటరీ విజయమ్మ, ఏఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డిలు హాజరై బహుమతులు అందజేశారు.

# సమయపాలన పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు**

**జాగటి రవితేజ**

ములుగు, నవంబర్ 17, ప్రభాతవార్త :

సమయపాలన పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాగటి రవితేజ అధికారులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొన్ని సంక్షేమ హాస్టళ్ల లో వార్డెన్లు సమయపాలన లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని, రెగ్యులర్‌గా విధులకు హాజరుకాని వార్డెన్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టళ్లలో మౌళిక వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో చదువులకు దూరం అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మందపల్లి స్వామి, కోయిల బాలేశ్వర్, కావిరి బైరేష్, పుర్రి




శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో నాగులచవితి

**దేవాలయాలకు పోటెత్తిన భక్త జనం**

ఏటూర్‌నాగారం, నవంబర్ 17, ప్రభాతవార్త:

నాగుల చవితి సందర్భంగా మండల కేంద్రంలోని నాగులమ్మ దేవాలయానికి శుక్ర వారం భక్త జనం పోటెత్తారు. అత్యంత భక్తి



శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పర్వదినం సందర్భంగా మహిళలు ఉదయాన్నే పుట్ట వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోశారు. తమ తమ కోర్కెలు నెరవేర్చాలని ప్రార్థించారు. అత్యంత పవిత్రమైన కార్తీక మాసం శివుడికి, మహా విష్ణువుకి ప్రీతికరమైన మాసమని పుణాలు చెబుతున్నాయి. కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయం, రామాలయం మరియు సాయిబాబా ఆలయం, హనుమాన్ దేవాలయాలు అత్యంత ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

# రోడ్ల పనులు ప్రగతి వెలుగుల..!

-రెడ్డిగూడెం, మేడారంలో సిమెంట్ రోడ్ల పనులు
-బురదలో నడిచివెళ్ళే కష్టాలు ప్రజలకు తొలిగెను
-రోడ్ల పనులను పరిశీలించిన ఉన్నతాధికారులు

మేడారం, ప్రభాతవార్త :

ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన మేడారం రెడ్డిగూడెంలో శతాబ్దాల కాలంగా సిమెంట్ రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడేది. ఇటీవల కాలంలో సిమెంట్ రోడ్లు మంజూరు అయ్యాయి. గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మేడారాన్ని సందర్శించిన సమయంలో రోడ్ల సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణానికి గాను నిధులు మంజూరు చేశారు. సంబంధిత శాఖ ద్వారా రోడ్ల పనులను చేపట్టారు. ఇంగ్లీష్ మీడియం, పోలీసు స్టేషన్, వడ్డెర కాలనీ, సారలమ్మ గద్దెల వెనుక ఈ రోడ్డు పనులు చేపట్టారు. 15 రోజులుగా ఈ పనులు ముమ్మరంగా చేస్తున్నారు. రోడ్డు పనులను పరిశీలించుటకు ఉన్నతాధికారులు సందర్శించి పనులను చూసి అభినందించారు. పనులు చాలా మన్నికగా ఉన్నాయని, చాలా కాలం ఉండే విధంగా నాణ్యతగా చేస్తున్నారని, రోడ్డు పనులు ఇలా ఉండాలని పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లు కింది స్థాయి అధికారులను అభినందించారు. ఆర్టీసీ వై.జంక్షన్ నుండి ఇంగ్లీష్ మీడియా వరకు నూతనంగా ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్ వద్ద నిర్మిస్తున్న రోడ్డు రెడ్డిగూడెం నుండి జంపన్నవాగు వైపుకు వెళ్ళే రోడ్డును తీసి వేస్తున్నారు. దాదాపుగా పనులు పూర్తికా వచ్చాయి. దీంతో రోడ్డు పనులు స్థానికులకే కాకుండా జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సౌకర్యంగా ఉంటుందని అధికారులు అన్నారు. వర్షాకాలం వస్తే వర్షం నీరంతా రోడ్డుపై నిలుస్తుంది. ఈ ప్రాంతం అంతా రోడ్లన్ని నీళ్ళతో నిండి ఉంటాయి. గుంతల్లో నిలిచిన బురద నీళ్ళతో రోడ్లు కనిపించకుండా పోతాయి.





స్థానికులు అవస్థలు పడేది. సిమెంట్ రోడ్ల నిర్మాణంతో మెరుగైన రోడ్ల సౌకర్యం కలిగిందంటున్నారు మహాజాతరకు వచ్చే భక్తులు ఆర్టీసీ వై.జంక్షన్‌లో బస్సులో దిగిన తరువాత లక్షలాది మంది భక్తులు ఇంగ్లీష్ మీడియం గురుకులం నుండి జంపన్నవాగుకు లక్షలాది మంది భక్తులు మూటముళ్ళే తలపై పెట్టుకుని కాలినడకన వెళ్తారు. వాగులో పుణ్యస్నానాలు చేసి వెనుతిరిగి రెడ్డిగూడెం పక్కన నుండి గద్దెకు చేరుకుంటారు. భక్తుల రద్దీతో జాతర సమయం అంతా ఈ రోడ్లు రద్దీగా ఉంటాయి. రోడ్ల సౌకర్యం లేకపోవడం మూలంగా ఇబ్బందులు కలిగేది. ఈ రోడ్ల నిర్మాణంతో మెరుగైన సౌకర్యం కలిగిందని భక్తులు అంటున్నారు.

## పోలింగ్ స్టేషన్‌లో వసతులు పూర్తిచేసుకుని ఇంటింటికి ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు జండగి



**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులు పూర్తి చేసుకోవాలని, ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని, వాటితో పాటు ఓటర్ గైడ్, సి-విజిల్ యాప్ అవగాహన కరపత్రాలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన రాజాపేట మండలంలోని రేణిగుంట జిల్లా పరిషత్ హై స్కూల్‌లోని 102, 103 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలని, ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా క్షేత్రస్థాయిలో ఓటర్ స్లిప్పులు, ఓటర్ గౌడ్ అందించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలనే అవగాహన క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్, బూత్ లెవెల్ అధికారులు ఉన్నారు.



## మునుగోడు నియోజకవర్గ ఓట్లు

**చండూరు,17నవంబర్,ప్రభాతవార్త:**

మునగోడు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,52648 మంది. వీరిలో పురుషులు 1,26,223 మంది ఓటర్లు,మహిళా ఓటర్లు 126421మంది. ఇతరులు 04మంది ఓటర్లు ఉన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో పురుషులు31362 మంది ఓటర్లు ఉండగా, మహిలలు 31506, ఇతరులు 01 ఉన్నారు. నారాయణపురం మండలంలో పురుషులు 19390మంది, మహిళా ఓటర్లు 19152మంది ఉన్నారు. మొత్తం 38542మంది ఉన్నారు.మునుగోడు మండలంలో పురుషులు 18483 మంది ఓటర్లు ఉండగా,మహిళా ఓటర్లు 18332మంది ,ఇతరులు 01ఉన్నారు. మొత్తం 36816మంది ఓటర్లు ఉన్నారు. చండూరులో 17348 పురుషులు ఓటర్లు, మహిళా ఓటర్లు 17270మంది, ఇతర ఓటర్లు 01,మొత్తం 34619మంది ఓటర్లు ఉన్నారు. మర్రిగూడ మండలంలో పురుష ఓటర్లు 14661మంది , మహిళా ఓటర్లు 14919మంది ఉండగా,మొత్తం ఓటర్లు 29580. అదేవిదంగా నాంపల్లి మండలంలో పురుషల ఓటర్లు 17343 ఉండగా, మహిళా ఓటర్లు 17,778మంది ,ఇతర ఓటర్లు 01 ఉన్నారు.మొత్తం ఓటర్లు 35,122 మంది ఓటర్లు ఉన్నారు. గట్టుప్పల్ మండలంలో 7636 పురుషులు ఓటర్లు, మహిళా ఓటర్లు 7464మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 15,100 ఉన్నారు.




## బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి: బొల్లం మల్లయ్యయాదవ్





**మోతె, నవంబర్ 17, ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మోతె మండలంలోని నామవరం, రాఘవపురం, రాఘవపురం ఎక్స్ రోడ్, లాల్ తండా, బల్లుతండా, సిరికొండ, రావిపహాడ్, అప్పన్నగూడెం, రాంపురం తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసీఆర్ కొట్లాడి మంది సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలుచేశారన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు, బీసీబంధు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతి నెల 3 వేల రూపాయలు అందిస్తామని, వికలాంగుల పింఛను 6 వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతో పాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు. కావున ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కన్మంత రెడ్డి, శశిధర్‌రెడ్డి, పచ్చిపాల వేణుమాధవ్, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, బీఆర్ఎస్ నాయకులు ఆరె లింగారెడ్డి, ఏలూరి వెంకటేశ్వర్‌రావు, మిక్కిలినేని సతీశ్, సొసైటీ ఛైర్మన్లు వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జాన్‌పాషా, కారింగుల శ్రీనివాస్, డి. నరేష్, ఎం. మధుసూదన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, గుండాల గంగులు, గాంధీ, కోటేష్, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్వి సహస్రకు తైక్వాండోలో గోల్డ్‌మెడల్

**చండూరు,17నవంబర్,ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన స్కూల్ గేమ్ సెలక్షన్స్ లో తైక్వాండో క్రీడలో చండూరుకు చెందిన బోనగిరి అన్వీ సహస్ర బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా చండూరు సిఐ ఎ.వెంకటయ్య శుక్రవారం అన్వీసహస్రను అభినందించారు.ఈ కార్యక్రమంలో కోచ్ నాగిళ్ల రమేష్,జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ గోలి అమరేందర్‌రెడ్డి,సెక్రటరీ సిహెచ్ ఏక స్వామి,జయసింహ,తదితరులు ఉన్నారు.

## నేడు మోత్కూరు మండలంలో పర్యటించనున్న బీఆర్ఎస్ అభ్యర్థి గాధరి కిషోర్



**మోత్కూరు, ప్రభాతవార్త :** మోత్కూరు మండలంలో శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్ పర్యటించనున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నపోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఉదయం 8 గంటలకు అనాజీ పురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని, 9 గంటలకు బుజీలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని, 10 గంటలకు కొండగడప గ్రామంలో ఎన్నికల ప్రచారంలో,11 గంటలకు పాటిమట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారని తెలియజేశారు. అదే విధంగా సాయంత్రం 4 గంటలకు పొడిచెడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో, 5 గంటలకు పాలడుగు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో, 6 గంటలకు దత్తప్పగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారని అన్నారు.

## జిల్లాకు అదనపు బ్యాలెట్ యూనిట్లు

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు



**సూర్యాపేట, నవంబర్ 17, ప్రభాతవార్త :** ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు ఈసీఎల్ నుండి మరో 570 అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని కలెక్టర్, ఎన్నికల అదికారి ఎస్. వెంకట్‌రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోదాంలో బియలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదారాబాద్ ఈసిఎల్ నుండి కంటైనర్లో 57 ఐరన్ బాక్స్ లలో 570 బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని, గోదాంలో పోటీ అబ్యర్థులు,పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంలో భద్రపరిచామని అన్నారు.తదుపరిచర్యలకై త్వరలోఎఫ్ఎల్‌సీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఐటి దాడులను వెంటనే ఆపేయాలి

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 17 ప్రభాతవార్త**

అయకట్టు ప్రాంతంలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రస్తుతం వరికోతలు జరుగుతున్న తరుణంలో రైస్‌మిల్లులను టార్గెట్ చేస్తూ ఆదాయపన్నుశాఖ అధికారులు గత రెండు రోజులుగా చేపట్టిన సోదాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు పేర్కొన్నారు. సాగర్ అయకట్టు పరిధిలో సాగునీరు విడుదల చేయకపోవడంతో పాటు, తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పంటలను అమ్ముకునేందుకు ఐటి దాడుల నేపథ్యంలో రైస్‌మిల్లుల వద్ద ధాన్యం ట్రాక్టర్లు పదుల సంఖ్యలో నిలిచిపోయాయి. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో రైస్‌మిల్లర్స్ ద్వారా డబ్బులు మార్పిడి జరుగుతున్న సమాచారంతో గత రెండు రోజులుగా మిర్యాలగూడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని రైస్‌మిల్లుల్లో ధాన్యం కొనుగోలు నిలిచిపోయాయి. గతంలో ధాన్యం విక్రయించిన రైతులు డబ్బుల కోసం మిల్లుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఐటి దాడుల విషయం తెలియని రైతులు ధాన్యం లోడ్లతో పలు మిల్లుల వద్ద నిరీక్షిస్తున్నారు. ప్రస్తుత సీజన్లో వరి కోతల కొరకు అవసరమైన యంత్రాలు రాకపోవడంతో పాటు, మారుతున్న వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో రైతుల్లో గుబులు మొదలైంది. దీనికి తోడు ఐటి దాడులంటూ మిల్లుల వద్దకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్స్ దిగుమతి చేసుకోకపోవడంతో పచ్చి సరుకు (ధాన్యం) ఆగమయ్యే పరిస్థితి నెలకొందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ధాన్యం కొనుగోలుకు ఐటి దాడులకు ముడిపెట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# మిత్రుడి కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో బాధిత కుటుంబానికి మిత్రులు శుక్రవారం బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నాంపల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. అతని కుమారుడు సంపత్ పాఠశాల మిత్రులు గ్రామానికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తమ వంతు సహాయంగా మిత్రుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల లక్ష్మీనారాయణ, కన్నం భాస్కర్, మండల మల్లయ్య, మొగులాజీ ఈశ్వర్, లక్క స్వామి, నాంపల్లి శ్రీనివాస్, ఒంటరి రాములు,



మజ్జిగ కుమారస్వామి, చీకటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పరపల్లిలో..**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మృతు రాలి కుటుంబానికి దాతలు చేయూత నందించారు. గ్రామానికి చెందిన నవీండ్ల రజిత అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందింది. భర్యతో సహ భర్త యాకయ్య వికలాంగుడు. అప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబం భర్య మృతితో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ ముందుకు వచ్చారు. వాట్సాప్ ద్వారా దాతలు స్పందించారు. మొత్తం రూపాయలు 22500 చందాలు రాగా వాటిని ఆ కుటుంబాన్ని పోస్టు ఆఫీసులో డిపాజిట్ చేసి అందించారు. ఇందుకు బాధిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో గ్రామ పెద్దలు, విద్యావంతులు, అంది వెంకటేశ్వర్లు, బొమ్మెర సతీష్, వట్టె రవికిరణ్, రుద్ర రాజు, మొగిళి స్వామి, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## జయముఖిలో ఓటర్లకు అవగాహనా కార్యక్రమం



నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని జయముఖి ఫార్మసి, ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య, వరంగల్ కన్స్యూమర్ ఫోరమ్‌ల కళాశాల ప్రిన్సిపాల్ వసుదేవమూర్తి ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫార్మసి ప్రిన్సిపాల్ వసుదేవమూర్తి మాట్లాడుతూ ఓటును ప్రతి ఒక్కరు బాగా ఆలోచించి దేనికి లొంగిపోకుండా మంచి అభ్యర్థికి ఎవ్వరు నచ్చుకుంటే నోటాకు అయినా రహస్యంగా, స్వేచ్ఛగా వేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరు అందరితో ఓటు వేయించి ఓటింగ్ శాతం పెంచాలన్నారు. తర్వాత స్వచ్ఛంద సంస్థల కార్యదర్శి కోట దేవిడ్ మాట్లాడుతూ తొందర పాటుతో ఓటును దుర్వినియోగం చేయవద్దని తర్వాత ఐదు సంవత్సరాలు బదపడవద్దని అన్నారు. ఫోరం రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశం అగ్రగామిగా ఎదగాలంటే మంచి ఎమ్మెల్యే అభ్యర్థిని తద్వారా మంచి ప్రభుత్వానికై సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ అడ్వైజరి మెంబర్ బెజ్జంకి ప్రభాకర్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక



చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. చేరిన వారిలో బానోతు శంకర్, వాంకుడోతు సర్దార్, భూక్య రెడ్యా, భూక్య వాల్యా, బాస్య, రమేష్, కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణచైతన్యరెడ్డి, గ్రామ సర్పంచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు ఐక్యం కావాలి



దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త

ముదిరాజులు చేయి చేయి కలిపి ఏకం కావాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని పోనకల్, బిక్కాజిపల్లి గ్రామాల్లో శుక్రవారం ముదిరాజ్‌ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచార న్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరొకసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పల్లె రమేష్, మత్స్య శాఖ అధ్యక్షులు లక్క రమేష్, మండల నర్సయ్య పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన 23వ మండల పూజా మహోత్సవ మహాన్నదానం

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో రెండో రోజున మహాధ్వజరోహనం నిర్వహించగా ఆలయ అర్చకులు దేవీష్‌మిశ్రా పూజా నిర్వహణలో తాంత్రీయ పద్ధతిలో గజధ్వారోహణ ముందుగా నూతన వస్త్రస్వామివారికి మంగళవాయిద్యాలతో పసుపు కుంకుమ పువ్వుల మహాధ్వజరోహనం పథకా విష్కరణ, చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ శుక్రవారం మహాన్న దానంలో వరంగల్ రైస్‌మిల్లర్స్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ దేవాలయ కమిటీ ప్రతి ఒక్కరికి మండల పూజా మహోత్సవ పూర్తి వరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, వంగేటి గోవర్ధన్ గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, చింతల కమలా కర్‌రెడ్డి, బొద్దుల దివాకర్, భూపతి లక్ష్మీ నారాయణ, చింతల నిరంజన్, శ్రీరాముల శంకరయ్య, నాడెం శాంతికుమార్, పబ్బ రమేష్ తదితర మాలాధార స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలి

దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను



భలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య రవాణా సౌకర్యం ఉపకార వేతనం మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. వార్షికపరీక్షల్లో పదో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. తరగతుల్లో వెనుకబడిన విద్యాలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, భద్రమ్మ, జ్యోతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను సమర్ధవంతంగా నిర్వహించాలి

**-ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రసాద్**

**-మేడిపల్లి ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త

కాటారం మండలంలోని మేడిపల్లి ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయం నుండి స్పెషల్ ఆఫీసర్ ఎం.లక్ష్మీ ప్రసాద్ తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను డార్మెటరీ భవనను, భోజనశాలను, లైబ్రరీ, హెల్త్ రూం, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. పదవతరగతి చదివే విద్యార్థులతో మాట్లాడి అందరూ 10జీపీఏ సాధించే విధంగా వారికి ప్రేరణ నిచ్చారు. విద్యార్థుల సమ్మేటివ్ అసిస్మెంట్ ఒకటి ఫలితాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ విద్యార్థుల కోసం బాత్‌రూమ్స్ ఓవర్‌హెడ్ ట్యాంక్ డైనింగ్ హల్ ఎక్స్‌టెన్షన్ చేయాలని విద్యుత్ సబ్స్టేషన్ బుల్



మోటర్ వంటి సదుపాయాలు కల్పించగలరని కోరారు. స్పెషల్ ఆఫీసర్‌తో పాటు సహయ గిరిజన అభివృద్ధి అధికారి దేశీరాం తనిఖీల్లో పాల్గొన్నారు. ఉపాధ్యా యులకు, భోధనేతర సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయు లందరూ కలిసి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ అందించిన టైం టేబుల్ ప్రకారం విద్యార్థులకు ప్రత్యేక తరగతులను స్లిప్ టెస్ట్‌లను స్టగీ అవర్స్ ఏర్పాటు చేసి వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను సమర్ధవంతంగా నిర్వహించి 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిశంకర్‌తో పాటు భోధన సిబ్బంది, భోదనేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ భారతి తెలిపారు. ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన చేపట్టే ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చ ఉంటుందన్నారు. ఇందుకు గ్రామాల సర్పంచ్‌లు మండల ప్రదేశిక సభ్యులు ప్రభుత్వ అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి 250 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

**- కండువాలు కప్పి**

**ఆహ్వానించిన వనమా, ఎడవల్లి**

కొత్తగూడెం, నవంబర్ 17 - ప్రభాతవార్త: జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మౌలా సాహెబ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంగు వేదాద్రి ఆధ్వర్యంలో 250 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణల ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చప్పిడి చిట్టిబాబు, గోరింట్ల అనీల్, 250 కుటుంబాలు వారు కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి వనమా వెంకటేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరి టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం వనమా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, రెడ్డెం తులసీరెడ్డి, సుజాతనగర్ మండల రైతు సమన్వయ మండల అధ్యక్షుడు పెద్దమళ్ల నరేంద్రకుమార్, లావుడ్యా సత్యనారాయణ నాయక్, లింగం సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.




## హత్యాయత్నం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

కొత్తగూడెం లీగల్, నవంబర్ 17 - ప్రభాతవార్త: ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి గొల్లపూడి భానుమతి శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... కూనవరం గ్రామానికి చెందిన గందమల్ల ప్రవళిక తన తల్లిగారి ఇల్లు అయిన ఊబర్గంపాడు మండలం మోతె గ్రామానికి చెందిన క్రిస్మస్ పండుగకు వచ్చిందని, తాను చదువుకునే రోజుల్లో కృపానందం కుమారుడు అద్దు మల్యాకి తనను వేదించిన విషయంలో పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టగా కౌన్సిలింగ్ చేసి రాజీ కుదిర్చారు. అది మనసులో ఉంచుకొని తన అమ్మానాన్నలను చంపాలని దురుద్దేశంతో ఉండి 2019 డిసెంబర్ 26న తన నాన్నను ఇంటి నుంచి బయటకు రోడ్డు మీదకు పిలిచి మాట్లాడుతుండగా గొడ్డలితో వచ్చి తన నాన్న గడదేశి అచ్చయ్య తలపై నరకాడు. అది చూసి తన అన్న తలపై, అమ్మ గూడపై కూడా కర్రలతో దాడి చేసి కొట్టారు. ఈ విషయమై అదేరోజు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కోర్టులో 13 మంది సాక్షుల విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో అఖిల్, ఉదయ్‌కుమార్‌లకు రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు రూ.2 వేలు జరిమానా విధించారు.

## బదిలీపై వెళ్తున్న పోస్టుమాన్‌కు సన్మానం

మంచుపల్లి, నవంబర్ 17 - ప్రభాతవార్త:



రుద్రంపూర్ పోస్టాఫీస్‌లో పోస్టుమాన్‌గా పనిచేస్తూ పదోన్నతిపై సత్తుపల్లికి వెళ్తున్న రాజాను విశ్వమాత మథర్ థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు గూడెల్లి యాకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల విధుల్లో చేరిన ఆయన పదోన్నతి పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకుబాపన అనుదీప్, కొంకటి కృష్ణ, హానోక్ రాజు, మహనమద్ రఫీ, ఇంచార్జి పోస్టుమాస్టర్ వీరన్న, రాజేంద్ర ప్రసాద్, త్రిపాటి, సుబ్బారావు, బావు సతీష్, శంకర్, జయరాజు, అజారుద్దీన్, రంగినేని పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**- పుట్టలో పాలుపోసిన మహిళలు**

జూలూరుపాడు, నవంబర్ 17 - ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం నాగుల చవితి పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పుట్టలో పాలు పోశారు. నాగదేవతకు కోడి గుడ్లను సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చడంతో కొందరు పిల్లలకు పుట్టల వద్ద చెవిపోగులనున కుట్టించారు. కాకర్ల గుట్టపై వేంచేసిన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని జూలూరుపాడు వెంగన్నపాలెం, కాకర్ల, పడమటి నర్సాపురం, గుండెపుడి తదితర గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు జరుపుకున్నారు.



## ఘనంగా నాగులచవితి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలంలో నాగులచవితి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. మహిళలు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఉపవాస దీక్షతో శివాలయాల్లో ఇతర నాగుల పుట్టల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులతో తరలివచ్చి సాంప్రదాయబద్ధంగా పుట్టకు పాలుపోసి కోడిగుడ్లు పూలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వమించి చిన్న పిల్లలకు మరియు పెద్దలు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగేంద్రునికి పూజలు

పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త

నాగుల చవితి పురస్కరించు కుని పరకాల పరిసర ప్రాంతాల్లోని ప్రజలు శుక్రవారం నాగేంద్రునికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతిఏటా దీపావళీ తరు వాత కార్తీక మాసంలో వచ్చే తొలి పండుగ నాగులచవితి సందర్భంగా భక్తులు నాగేంద్రుడు కొలువుండే పుట్టల్లో ఆయనకు ప్రీతిపాత్రమైన పాలు, గుడ్డు వేసి నాగేంద్రునికి మొక్కులు తీరుస్తారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతులు పొలం పనులకు వెళ్లే సమయంలో పాములు, విషపురుగులు తమకు ఎటువంటి హానీ చేయ కూడదని మొక్కుకుంటారు. అలాగే పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయం పుట్టలో ప్రజలు పాలు, గుడ్లు వేసి నాగేంద్రునికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాంతాల్లోని పుట్టల వద్ద భక్తులతో కిటకిటలాడాయి.

## ఘనంగా కార్తీక మాసం పూజలు

పరకాల, నవంబర్ 17, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని భవానీ సహిత కుంకు మేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మొదటి శుక్రవారం సందర్భంగా పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను అర్చకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. నాగుల చవితి కూడా ఇదే రోజు కావడంతో పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున మహిళలు నాగ దేవునికి పుట్టలో పాలు పోసి దీపాలను వెలిగించారు. అదేవిధంగా తులసి, మారేడు, మేడి, ఉసిరి, తెల్ల జిల్లేడు వృక్షాల వద్ద దీపాలను వెలిగించి నైవేద్యం సమర్పించారు.

**కార్తీక మాసంలో అన్నదానం పుణ్యకార్యం..**

కార్తీక మాసంలో శివాలయాలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్యకార్యం అని శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆలయంలో పట్టణానికి చెందిన శ్రీధర్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివాలయాల వద్ద స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచి పుణ్యకార్యమని ఆయన తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి పర్వదినం

చంద్రుగొండ, నవంబర్ 17 - ప్రభాతవార్త:



మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నాగుల చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాగుల చవితి సందర్భంగా మహిళలు పుట్టలో పాలుపోసి నాగేంద్రస్వామికి నమస్కరించారు. చంద్రుగొండ, మద్దుకూరు, పోకలగూడెం, రావికంపాడు, ఇమ్మడి రామయ్య బంజర్ తదితర గ్రామాల్లో నాగుల చవితిని ఘనంగా జరుపుకున్నారు.

## కాలినడకన నాచారం బయల్దేరిన భక్తులు

చంద్రుగొండ, నవంబర్ 17 - ప్రభాతవార్త:



మండలంలోని దామరచర్ల గ్రామానికి చెందిన పలువురు భక్తులు ఏర్పూరు మండలం నాచారం వెంకటేశ్వరస్వామి ఆలయానికి బయల్దేరి వెళ్లారు. సుమారు 60 కిలోమీటర్ల దూరంలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు శ్రీనివాసా గోవిందా... అంటూ కాలినడకన బయల్దేరి వెళ్లారు. పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోనున్నారు.

## నేటి నుంచి ధర్మశాస్తా ఆలయంలో ఉచిత భోజన సదుపాయం

కొత్తగూడెం, నవంబర్ 17 - ప్రభాతవార్త: స్థానిక రైటర్‌బస్తీలోని శ్రీధర్మశాస్తా ఆలయంలో శనివారం నుంచి అయ్యప్ప దీక్షాపరులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు ఆలయ ముఖ్య కార్యదర్శి కృష్ణమూర్తి గురుస్వామి తెలిపారు. డాక్టర్ ఏ.నాగరాజు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, రాత్రి బిక్ష కార్యక్రమాన్ని వీరవర్ధన్ చేతుల మీదుగా ప్రారంభిస్తారని అన్నారు.



# కార్మికుల శ్రేయస్సే బీఆర్ఎస్ లక్ష్యం

**- బీఆర్ఎస్‌తోనే సింగరేణి మనుగడ**
**- మరొక్కసారి అవకాశం ఇవ్వండి... మీ వెంటే ఉంటా**
**- బొగ్గుగనుల్లో వనమా విస్తృత ప్రచారం**



**కొత్తగూడెం, నవంబర్ 17 – ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమా వెంకటేశ్వరరావు శుక్రవారం జీకేవోసీ, పీవీకే 5గని, ఏరియా వర్క్‌షాప్ గేట్ బయట టీబీజీకేఎస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులను ప్రత్యక్షంగా కలుసుకొని ఓటును అభ్యర్థించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్‌లో వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సింగరేణి కార్మికులపై ఉన్న ప్రేమ, గౌరవంతో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన సింగరేణి కార్మికులు మీద ఉన్న అభిమానంతో అనేక హక్కులు, సౌకర్యాలు, సింగరేణిలో అమలు చేస్తున్నారని అన్నారు. ఇక నేను ఇక్కడే పుట్టిన ఈ ప్రాంతం వాడిగా కొత్తగూడెం ఏరియా కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ కష్టాలను, ఆపదలను తొలగించడానికి ముందుండి పోరాటం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. 20 సంవత్సరాలు క్రితం 5బీ గనిని మూసివేయాలని యాజమాన్యం చూస్తే తాను ఆమరణ నిరాహార దీక్ష చేసి అడ్డుకున్నానని, అదే విధంగా వీకే 7 మైన్ మూసివేస్తే ఆ మైన్ కార్మికులు, ఇతర ఏరియాలకు బదిలీలు కాకుండా ఇక్కడే సర్దుబాటు చేయించడం జరిగిందని అన్నారు. వీకేవోసీ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇళ్లస్థలాలు కూడా ఇప్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జేవీఎస్ చౌదరి, బదావత్ శాంతి, ఎండీ రజాక్, కూసన వీరభద్రం, కాపు కృష్ణ, ఉమర్, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గౌస్, తొగరు రాజశేఖర్, గోపు కుమార్, పోశం శ్రీను, గడప రాజయ్య, బుటిక రాజేశ్వరరావు, మోహన్‌రెడ్డి, జలిలన కిరణ్, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# పాలేరు గడ్డపై గులాబీ జెండా ఎగరటం ఖాయం



పాలేరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

**తిరుమలాయపాలెం, నవంబర్ 17, ప్రభాతవార్త ః**



ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆంఎస్ ప్రభుత్వం ఏర్పాటుతో పాటు పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అబ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని పాలేరు గడ్డపై గులాబీ జెండా తప్ప ఏ జెండా ఎగరదని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పైనంపల్లి ధరావత్ తండా ఆల్ తండా, జూపెడ బంధం పల్లి బీరోలు, ఏలూరివారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కందాళకు గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతితో కంంకుమ తిలకం దిద్ది ఘనంగా నీరాజనం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 70సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో తెలంగాణ రాష్ట్రం ఏమీ అభివృద్ధి చెందలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో అభివృద్ధి ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు రహదారులు రాష్ట్రాల్లో కావాల్సిన మౌలిక వసతులతో పాటు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధి కొరకు చేశారన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, సర్పంచులు వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, దేవారం దేవేందర్‌రెడ్డి, లంజేపల్లి మోహినమ్మ, వెంకన్న, ఆలస్యం నాగేశ్వరరావు, ఎంపీటీసీ ధరావత్ శంకర్, బీరోలు ఎంపీటీసీ ఏనుగుల మాలతి, శ్రీధర్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో రేగా కాంతారావు విస్తృత పర్యటన





## మండలంలో కారు స్పీడు

**ఆళ్లపల్లి నవంబర్17ప్రభాతవార్త:**
తెలంగాణ ఎన్నికలలో భాగంగా ఎన్నికల ప్రచారంలో పినపాక నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ది రేగాకాంతారావు శుక్రవారం మండలంలో అన్ని గ్రామాలలో విస్త్రుతంగా పర్యటించారు. గ్రామాలలో మహిళలు ప్రజలు కెసిఆర్ పెట్టిన పథకాలు రేగాకాంతారావు చేసిన అబివృద్ధి పనుల గుర్తుపెట్టుకోని గ్రామాలలో ప్రజలు ఎమ్మెల్యేరేగాకాంతారావుకి స్వాగతం పలికారు.బ్యాండు చప్పులతో మహిళలు పూల వర్షం కురిపించారు.ప్రతిగ్రామంలో ప్రజలకు గడపగడపకు ప్రచారంతో ఎన్నికల మాకయని పోస్టులో ఉన్న పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్దించారు.కేసిఆర్ బీమాతో ఇంటింటికి దీమా అని కేసిఆర్ నాయకత్వం రాష్ట్రప్రజలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే రేగాకాంతారావు అన్నారు.గడిసిన పది సంవత్సరాలలో కేసిఆర్ హయామంలో ఎంతో అబివృద్ధి జరిగిందని కేసిఆర్ పెట్టిన పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందుతున్నాయని వార న్నారు. అబివృద్ధి దిశలో అనుకున్నదానికంటే ఎక్కువ అబివృద్ధి జరిగిందని ఈ ఎన్నికల్లో కారు గుర్తుకి ఓటు వేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్దించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపి కొంద్రు మంజు భార్గవి,మండల ఆధ్యక్ష కార్యదర్శులు పాయం నర్సింహారావు, ఎస్‌కే బాబ,ఉపాద్యక్షుడు కొమరం వెంకటేష్ సర్పంచులు,రైతుసమన్వయ కమిటిఅధ్యక్షుడు కొమరం వెంకన్న, పినపాక యూత్ ప్రదానకార్యదర్శి సయద్ ఆరీప్,జిల్లా మైనార్టీ జిల్లా ఉపాద్యక్షుడు ఎండీ ఆదాం,కోప్రేట్యూ చెర్మెన్‌గొగ్గెల రామయ్య ప్రవీణ్,ఖయ్యూం కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గోన్నారు



## రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్‌లో జిల్లా విద్యార్థుల ప్రభంజనం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 17 – ప్రభాతవార్త:**
ఈ నెల 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన కళా ఉత్సవ్ 2023 రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా నుంచి పాల్గొన్న 17 మంది విద్యార్థుల్లో 11 మంది బహుమతులు గెలుచుకున్నారని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని అన్నారు. ఈ నెల 13వ తేదీన కొత్తగూడెంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించిన 17 మంది బృందాన్ని రాష్ట్రస్థాయికి పంపించడం జరిగిందని డీఈవో చెప్పారు. వీరు రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనపర్చి జిల్లాకు మంచిపేరు సాధించడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలిపారు. వచ్చేనెల మొదటి వారంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా (ఖరీఫ్ 2023 -2024) ధాన్యం కొనుగోలు చేయుటకు గాను, చర్ల, లింగాపురం, జీ.పీ.పల్లి, కొయ్యూరు, ఉప్పరిగూడెం, దోసిళ్ళపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు సంఘ కార్యదర్శి ఎస్డీ జిలాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు గ్రేడ్ ఏ రకం రూ.2203లు, సాధారణ రకం రూ.2183లు పొందాలంటే రైతులు పండించిన వరి పంటను తమ తమ కళ్ళాలలో 17 తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టుకుని తదుపరి సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్యాడీ క్లినర్ నందు శుభ్రపరిచిన తదుపరి కాటాలు వేయబడునని తెలియజేశారు. రైతులు ఏఈవో నుండి టోకెన్ తీసుకొనవలెనని, తమ వెంట పట్టాదారుపాసుపుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్‌లను తమ వెంట తీసుకుని రావాలని తెలియజేశారు. కావున రైతులు పండించిన పంటను మధ్యవర్తులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని మద్దతు ధర పొందాలని సూచించారు.

# కేసీఆర్ పగటి కలలు కంటున్నారు

**-దోపిడి పాలనకు చరమగీతం పాడుదాం**

**-మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17 ః**
తెలంగాణ రాష్ట్రానికి మూడో సారి కూడా తానే ముఖ్యమంత్రిని కాబోతున్నానని కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కలలు కంటున్నారని, కేసీఆర్ కలలను కల్లలు చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణం కట్టుకుని ముందడుగు వేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ కో-చైర్మన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు ఇచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మణుగూరు కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ముఖ్య అతిధిగా హాజరైన



కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దోపిడి పాలనకు అంతం పలకాలని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కార్యక్రమానికి హాజరైన జన సందోహాన్ని ఆయన అభ్యర్థించారు. పినపాక నియోజకవర్గంలో అధికార మదంతో స్థానిక ఎమ్మెల్యే, ఆయన అనుచరులు చేస్తున్న ఆగడాలను అడ్డుకట్ట వేయాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాల్సిన ఆవశ్యకత స్థానిక ప్రజలపై ఎంతైనా ఉందన్నారు. 6 గ్యారంటీలతో తెలంగాణ ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఏ మాత్రం వెనకడుగు వేయబోదని పొంగులేటి హామీ ఇచ్చారు. భూ కబ్జాలు, ఇసుక మాఫియా, దోపిడి నుండి ప్రజలకు విముక్తి కలగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ మీటింగ్‌కు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా



**ఒకరి మృతి**

**పలువురుకి గాయాలు**

**అశ్వాపురం,నవంబర్17,ప్రభాతవార్త**
మండలపరిధిలోని కళ్యాణపురం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా పలువురుకి గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ శుక్రవారం మణుగూరులో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్‌కు జగ్గారం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ట్రాక్టర్‌లో బయలు దేరారు.కళ్యాణపురం వరకు వెళ్ళాక ట్రాక్టర్ టైరాడ్ ఎండ్ ఊడిపోవడంతో ట్రక్కు అదుపుతప్పి బోల్తాపడటంతో సోడె వెంకటేశ్వర్లు(55) బలమైన గాయాలు కాగా ఆరుగురికి స్వల్ప గాయాలు కావడంతో మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా వెంకటేశ్వర్లు మృతిచెందాడు. క్షతగాత్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మణుగూరు నుండి భద్రాచలంలోని ప్రైవేటు



హాస్పిటల్‌కు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు భరోసానిచ్చిన పొంగులేటి

ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ శుక్ర వారం మణుగూరులో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్‌కు వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ట్రక్కు బోల్తాపడటంతో కాంగ్రెస్ కార్యకర్త ఒకరు మృతిచెందగా ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకు అండగా వుంటానని ఖర్చంతా భరిస్తానని పార్టీ నాయకుడు బట్టా



విజయ్‌గాంధీతో చరవాణిలో మాట్లాడి భరోసా కల్పించారు.

# ఈసారి కమ్మ సామాజిక వర్గం పువ్వాడ అజయ్ వైపే

**ప్రముఖ బిల్డర్ వాసిరెడ్డి అనిల్ కుమార్**

**ఖమ్మం, నవంబర్ 17, ప్రభాతవార్త**
తాను కమ్మ సామాజిక వర్గం అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నానని, కమ్మ సామాజిక వర్గం మొత్తంగా కాంగ్రెస్ పార్టీ కొమ్ము కాయడం లేదని, అది సామాజిక మాద్యమాల్లో అసంబద్ధంగాను వక్రీకరణలతోనూ ఉద్దేశ పూర్వకంగా ప్రచారంలో ఉన్నది అవాస్తమని ప్రముఖ బిల్డర్ వాసిరెడ్డి అనిల్ కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌ని ప్రతి కులమూ తమ సొంత వ్యక్తిగానే పరిగణిస్తున్నాయని, అలాగే కమ్మ సామాజిక వర్గం కూడా ఉందని అన్నారు. కమ్మ సామాజిక వర్గం అలా స్వంతం చేసుకోవడానికి చాలా సహేతుక కారణాలున్నాయని, అవి ప్రస్ఫుటంగా కనిపించే నగ్నసత్యాలని అభిప్రాయపడ్డారు. కనిపించకుండా కళ్లు మూసుకున్నంత మాత్రాన కనుమరుగై పోవని, చరిత్ర లోతుల్లోకి వెళ్లకుండా వర్తమానాన్ని గమనించినా చాలన్నారు. ఎన్నికల ఊసు రాజకీయ అవసరాలు లేని సమయంలోనే మాజీ ముఖ్యమంత్రి నందమూరి విగ్రహ ప్రతిష్టాపన కోసం రెండు సంవత్సరాల క్రితమే కార్యక్రమాలు ప్రారంభించిన వాస్తవాన్ని కమ్మ సామాజిక వర్గం గమనంలోకి తీసుకుని పువ్వాడను అభినందించిన విషయం గుర్తు చేశారు. అధికారంలో లేకపో యినా సమాజంలో ప్రముఖ స్థానంలో లేకపో యినా ఎలాంటి రాజకీయ అవసరాలకు ఉపయో గం ఉండదని తెలిసినా వ్యక్తిత్వాన్ని, సౌశీల్యాన్ని గౌరవించి



సాదరంగా చేకూరి కాశయ్య బాగోగులు పర్యవేక్షించిన వ్యక్తి పువ్వాడ అని అన్నారు. వాడకూడని జుగుప్సా కర పదాలతో చంద్రబాబును అవహేళన చేసిన వ్యవస్థలను, వ్యక్తులను కమ్మ సామామాజిక వర్గం స్వంతం చేసుకోదని తెలిపారు. తెలుగు దేశం పార్టీ కూడా ఖచ్చితంగా సహజంగానే దూరం పెడుతుందని తెలిపారు. అక్రమ అరెస్ట్ తర్వాత బయటకు వచ్చిన బాబు తనకు అండగా నిలబడిన పార్టీలలో బిఆర్ఎస్ ఉందని చెప్పారు. కాని కాంగ్రెస్‌ని కాదని నర్మగర్భంగా వ్యక్తీకరించారు. ఏ తెలుగు దేశం కార్యకర్త కూడా బాబు అభిప్రాయానికి వ్యతిరేకంగా పని చేయదని, కమ్మ సమాజ అభ్యున్నతి కోరుకునే వారెవరూ బాబు అభిప్రాయాన్ని గౌరవించకుండా ఉండరని తెలిపారు. బిఆర్ఎస్ అధిష్టానం కూడా కమ్మ సామాజిక వర్గాన్ని తక్కువ చేయలేదని, దూరం పెట్టలేదని తెలిపారు. జగన్ వికృత చేష్టల్లో భాగంగా కమ్మ మార్గదర్శిని అరెస్ట్ చేసి లిఫ్ట్ చేసే ప్రయత్నాలను నిర్వందంగా వమ్ము చేసి అడ్డు నిలిచిన కేసీఆర్ కమ్మ సామాజిక వర్గం దూరం చేసుకునే మూర్ఖపు చర్యలు తీసుకుని తనగొయ్యి తానే తవ్వుకోదని అభిప్రాయ పడ్డారు. ఆంధ్రా అయినా తెలంగాణ అయినా ఏ కులమూ కొడలి నానీలను స్వంతం చేసుకోదని, పైగా తమవాడని చెప్పుకోవడానికి సిగ్గ పడుతోందన్నారు. 40వేలకు పైగా ఓట్లు ఉన్న కమ్మ సామాజిక వర్గం తమ వాడనుకుని నమ్మితే ఏ వ్యక్తి ఎన్నికలలో ఓటమి చెందరని అది కాదన లేని వాస్తమన్నారు. తనకు తెలిసి తన గమనంలోకి వచ్చిన వ్యక్తుల వ్యక్తీకరణలు, అభిప్రాయాలు పరిశీలించినపుడు అత్యధిక శాతం కమ్మ సామాజిక వర్గం ఈసారి కూడా అజయ్‌తోనే ఉందని, అజయ్ గెలుపు ఖమ్మానికి అవసరమన్న వాస్తవాన్ని గుర్తించిందన్నారు. అందుకే నిశ్శబ్ద ఏకీకరణకు కమ్మ సామాజిక వర్గం అయతమైందని అన్నారు.






# ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,నవంబర్ 17, ప్రభాతవార్త ః**
నూతన కలెక్టరేట్‌లో నిర్వహించబడుచున్న ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌కి వచ్చే ఫిర్యాదులు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఏ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 367ఫిర్యాదులు రాగా, పరిష్కరించినట్లు, 1950టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 616కాల్స్ వచ్చినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టు స్ట్రాంగ్ రూమ్‌లపై నిఘా పెట్టాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద ప్రభుత్వ వాహనాలు పోలీస్ , అంబులెన్స్ అభ్యర్దుల రాజకీయ పార్టీ ప్రతినిధుల వాహనాలు తనికీ చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ఏ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టీయుహెచ్ ఫలితాలలో విజయ దుంధుబి మ్రోగించిన ఎస్‌బిఐటీ విద్యార్థులు

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 17, ప్రభాతవార్త ః**



జెఎన్‌టీయుహెచ్ తాజాగా విడుదల చేసిన మొదటి సంవత్సర, 2వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రథమ స్దానంలో నిలబడటమే గాక యూనివర్సిటీ స్దాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో వెల్లంకి రాజశ్రీ 9.8, ఎస్‌జీపీఎ ఎండి ఆయేషా 9.7, సాయిదీప్తి 9.6, ఎస్‌జీపీఎ సాదించి ఖమ్మం జిల్లాలోనే మరి ఎవ్వరికి సాధ్యంకాని అత్యేత్తమ ర్యాంకులను యూనివర్శిటీ స్దాయిలో సొంతం చేసుకున్నారని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్దినీ, విద్యార్థులకు వారి విజయానికి తోడుగా వెన్నంటి ఉండి... ఎప్పటికప్పుడు వాళ్ళ సందేహాలను నివృత్తి చేసిన అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేకంగా కళాశాలలో నిర్వహించిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో ప్రతిభ కనపరచిన విద్యార్దినీ, విద్యార్థులకు అభినందనలతో పాటు ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.... అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం వల్లనే ఈ విజయం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో మరిన్ని విజయాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ అమిత్‌బిజ్, ఎకాడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా॥ ఎవీవీ శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జి రవీంద్రబాబు, డా॥ ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# ఆదాయపన్ను అంశాన్ని మ్యానిఫెస్టోలో పెట్టాలి

**-మాజీ ఎంపీ పొంగులేటిని కలిసి సింగరేణి కార్మికులు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17 :*
బొగ్గు గని కార్మికుల ఆధాయ పన్ను మినహాయింపు, బొగ్గు గని ప్రైవేటీకణ నిలిపివేయడం గురించి పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు మాట్లాడాలని, ఈ అంశాన్ని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరుతూ మణుగూరులో మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఏఐసీసీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరిని సింగరేణి కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాసర్ పాషా, కుమార స్వామి, గట్టయ్య, యాకయ్య, అబ్బులు, రవి, మూర్తి, జానకి ప్రసాద్, అహ్మద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎంపీ ఎంగులేటికి ఐఎఫ్‌టీయూ వినతి..:**సింగరేణి కాంట్రాక్టు కార్మికులను



క్రమబద్ధీకరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరుతూ మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు శుక్రవారం మణుగూరులో మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు మంగిలాల్, వీరబాబు, శ్రీరాం, రవి, శివరామకృష్ణ, సాంబశివరావు, సంజీవరావు, వెంకటేశ్వర్లు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు స్లిప్‌లు, గైడ్స్ పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17 :*



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండల కేంద్రంలో ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్, ఓటర్ గైడ్‌ల పంపిణీ ప్రారంభించారు. మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, సిబ్బందితో కలిసి ఇంటింటికి ఓటర్ స్లిప్‌లు, గైడ్‌లు అందజేశారు. ఏఈ రెనాల్డ్ తదితరులు పాల్గొన్నారు.



## నాగులమ్మకు ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17 :*
మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో నాగుల చవితి సందర్భంగా శుక్రవారం నాగులమ్మ ఆలయంలో పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓ స్లిప్పుల పంపిణీ

*పినపాక, నవంబర్ 17, ప్రభాతవార్త*
మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని ఎంపిడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, బిఎల్‌ఓలను శుక్రవారం ఆదేశించారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలకు స్లిప్పులను వారు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటర్లకు స్లిప్పులను సకాలంలో పంపిణీ చేసి ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేలా బిఎల్‌ఓలు ఓటర్లకు చైతన్యం కల్పించాలన్నారు. ఎన్నికల విధులను తప్పక పాటించాలని, ఎక్కడా అలసత్వం చేయరాదన్నారు. అదేవిధంగా స్థానిక ఎంపిఓ వెంకటేశ్వరరావు ఓటర్లకు స్లిప్పులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 25లోపు ఓటర్లకు పూర్తిస్థాయిలో స్లిప్పులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓలు, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి మామునూరులో ఘనస్వాగతం పలికిన నాయిని

ప్రభావార్త- సుబేదారి:
రాహూల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ వరంగల్ తూర్పు నియోజకవర్గం వస్తున్న నేపథ్యంలో మామునూరు ఎయిర్‌పోర్టులో హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మాజీ మంత్రి కొండ సురేఖ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన పాదయాత్ర, కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడలు

ప్రభాతవార్త- సుబేదారి:
హన్మకొండ జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాల మేరకు క్రీడా పోటీలు నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన క్రీడాకారులకు ఎస్‌విఈఈపి(సిస్టమ్యాటిక్ ఓటర్ ఎడ్యూకేషన్ ఎలక్రోటలర్ పార్టిసిపేషన్) ప్రోగ్రామ్ ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచి ఓటింగ్‌పై అవగాహన కల్పించడానికి ఈ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ గుగులోతు అశోక్‌నాయక్, క్రికెట్ కోచ్ అఫ్జల్, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ నాగులమ్మ దేవాలయంలో ఘనంగా నాగుల చవితి పూజలు

**-నాగులమ్మ పుట్టకు మహిళల పూజలు**

**-నాగులమ్మతల్లి నామస్మరణతో మార్మోగిన నాగులమ్మ ఆలయం**

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారి ఆలయం నాగుల చవితి పర్వదిన పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారు జాము నుండే భక్తులతో కిటకిటలాడింది. భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగులమ్మ పుట్టకు, కంక నాగుల పుట్టకు పాలు పోసి, పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టూ ప్రక్కల ఉన్న రాజుపేట, రామణక్కపేట, బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, వాడగూడెం, పాలయిగూడెం, వాగొడ్డుగూడెం తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవడంతో ఆలయ ప్రాంగణం నిండి పోయింది. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి వచ్చిన భక్తులకు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

## విశ్వవిద్యాలయ అభివృద్ధిలో లైఫ్‌సైన్స్ విభాగాలు ప్రధాన భూమికపోషిస్తాయి

**- కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17
ప్రభాతవార్త :
విశ్వవిద్యాలయ అభివృద్ధి, న్యాక్ గ్రేడ్ సాధనలో లైఫ్‌సైన్సు విభాగాలు ప్రధాన భూమిక వహించాయని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బోటనీ విభాగ అధిపతి డాక్టర్ జి.లక్ష్మారెడ్డి అధ్యక్షతన "రీసెంట్ అడ్వాన్స్ ఇన్ బొటనికల్ రీసెర్చ్" అనే అంశంపై బోటనీ విభాగ సెమినార్ హాల్‌లో బోటనీ విభాగ పూర్వ విద్యార్థుల సంఘం, బోటనీ విభాగ సహకారంతో నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. న్యాక్, వేల్స్ యూనివర్శిటీ ప్రతినిధుల బృందం విశ్వవిద్యాలయ గ్రీన్‌బెల్ట్‌ను అభినందించిందన్నారు. హెర్బల్, బొటానికల్ గార్డెన్‌లను నిర్మించుకుందాం అన్నారు. వివిధ సబ్జెక్టులు, విభాగాల మధ్య మల్టీ డిసిప్లిన్ అప్రోచ్ అవసరం అన్నారు. పరిశోధనలు మార్కెట్ కాబడాలని, విశ్వవిద్యాలయ పరిశోధనలు బయట సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. టీచర్, స్టూడెంట్ మధ్య రిలేషన్ బలహీన పడుతుందన్నారు. ఇది శుభపరిణామం కాదని, విద్యార్థులు



ఎప్పుడూ టీచర్‌లతో ఇంటరాక్షన్ అవసరం అన్నారు. విశ్వవిద్యాలయ ఒప్పంద, పార్ట్‌టైం అధ్యాపకుల పరిశోధనలకు మంచి ఇండెక్స్ ఉందని కొనియాడారు. విభాగ పూర్వ విద్యార్థులు వార్షిక నివేదిక బొటానికను ఆవిష్కరి ంచారు. గౌరవ అతిథులు విశ్రాంత ఉపకులపతి ఆచార్య విద్యావతి మాట్లాడుతూ గొప్ప గురు పరంపర విశ్వవిద్యాలయంలో కొనసాగాలని అన్నారు. విద్యార్థులు తనను అభివృద్ధి చేసిన టీచర్‌ను మరువద్దని, బోటనీ విభాగంలోని పరిశోధనలు విస్తృతం కావాలని అన్నారు. విశ్రాంత ఆచార్యులు పూర్వపు పార్లమెంట్ సభ్యులు ఆచార్య సీతారాం నాయక్ మాట్లాడుతూ వివిధ పథకాల ప్రతిపాదనలు జాతీయ సంస్థలకు అందించినట్లు జాతీయ సేవా పథకం ట్రైనింగ్ సెంటర్‌కూడా అనుమతి వచ్చినట్లు తెలిపారు. ఈ సదస్సులో లక్నో సెంట్రల్ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య నవీన్‌కుమార్ అరోరా కీలక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్‌ఎం.రెడినడ, ఆచార్య సి.మనోహరాచారి, ఆచార్య వి.తిరుపత య్యతో పాటు విశ్రాంత ఫ్యాకల్టీ ఆచార్య ఎ.సదానందం, ఆచార్య ఎన్.రామస్వామి, ఆచార్య కృష్ణారెడ్డి, డాక్టర్ సురేఖ, విభాగ ఆచార్యులు పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ఆచార్య మహ్మద్ ముస్తఫాతోపాటు ఒప్పంద అధ్యాప కులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధ కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠం నేర్చుకున్న తర్వాతనే విద్యార్థులకు నేర్పించాలి

చిట్యాల,నవంబర్ 17, (ప్రభాతవార్త):

ఉపాధ్యాయుడు పాఠాన్ని నేర్చుకున్న తర్వాతనే విద్యార్థులకు నేర్పాలని విద్యాశాఖ రాష్ట్ర రిసోర్స్ గ్రూప్ సభ్యుడు శేషు అన్నారు. శుక్రవారం చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కరుణాకర్‌రెడ్డిఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు ఏ విధంగా రాయడం,చదవడం, వినడం అనే విషయాలన్ని వివరణ ఇచ్చారు. పాఠ్యపుస్తకాలు,వర్క్‌షీట్ అలైన్మెంట్ చేసుకోవాలని సూచించారు. ప్లాన్ ప్రకారం సోపానాలు ఉపయోగిస్తూ బోధన అభ్యసనా ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. ప్రాక్టీసు పీరియడ్‌లో విద్యార్థులను గ్రూప్స్ లుగా వర్క్‌షీట్ చేయించాలని తెలిపారు.ప్రతి విషయాన్ని ప్రతివిద్యార్థి అర్థవంతంగా చదివేలా కృషి చేయాలని వారు ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కుకట్ల నర్సింహ, ప్రత్యేక



ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, సిఆర్‌పిలు జాన్, ప్రవళిక, మరియు అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

### -స్ట్రాంగ్‌రూం,బూత్‌లను పరిశీలించిన అబ్జర్వర్

మధిర,నవంబర్17(ప్రభాతవార్త)

నియోజకవర్గం పరిధిలో సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్‌బూత్‌లపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతున్నదని మధిర నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కానారామ్(ఐఎఎస్) తెలిపారు. శుక్రవారం మధిర నియోజకవర్గ కేంద్రం పరిధిలోని ఇవిఎంలను భద్రపరిచిన ఖాజీపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఆయన పరిశీలించారు. మండల పరిధిలోని పలు సమస్యాత్మకంగా గుర్తించిన ప్రాంతాలను సందర్శించిన ఆయన ఆయా గ్రామాల పరిధిలో ఉన్న పోలింగ్‌బూత్ వద్ద తీసుకోవాల్సిన భద్రతాచర్యలు, ఇతర అంశాలపై రిటర్నింగ్ అధికారి జి.గణేష్,తహాశీల్దార్ వెంకటేశ్వర్లుకు సూచించారు.



## రైతులకు భారమైన వరి కోతల వ్యయం

### - నేలకొరిగిన వరిపంటతో పెరిగిన ఖర్చు

నేరేడుచర్లటౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ప్రస్తుత వానాకాలం పంట సాగులో ఈనెల మొదటి వారంలో కురిసిన వర్షాలకువీచిన ఈదురు గాలులకు వరి పంట నేలకొరగడంతో రైతులకు వరి కోతల వ్యయం పెరిగింది. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన సాగర్ ప్రాజెక్ట్‌లోకి నీరు రాకపోవడంతో సాగు నీరు విడుదల కాలేదు. దీంతో ఆయకట్టు ప్రాంతంలో బావులు, బోర్లు, చెరువులు ఆధారంగా చేసుకొని రైతులు వరిపంట సాగు చేశారు. ఉన్న నీటి వనరులతో వ్యయ ప్రయాసలకోర్చి ఆరుగాలం శ్రమించి పెట్టుబడులు పెట్టి సాగు చేయగా ఈనెల మొదటి వారంలో కురిసిన వర్షాలకుమండలంలో సుమారు 3500 ఎకరాల వరిపంట నేలకొరిగింది. సాధారణంగా ఉన్న వరిపంట కోత కోయడానికి సుమారు ఒక ఎకరం వరి కోత యంత్రం ఒక గంటలో కోయడం పూర్తి చేయగా, నేలకొరిగిన పంట కోయడానికి సుమారు 3 గంటలపైన పడుతుండటంతో వరి కోతల యంత్రం సమయం ఎక్కువ పట్టడమే కాకుండా మబ్బులతో నిండిన వాతావరణం నెలకొనడంతో వరికోత యంత్రం ధరలు కూడా పెంచడంతో అన్నదాతలకు వరికోతల భారం మరింత పెరిగింది.ఈ సంవత్సరం సాగర్ నీరురాకపోయినా అందుబాటులో ఉన్న నీటి వనరులతోనే సాగు చేసిన రైతులకు అధిక దిగుబడి రావడ o, ధర కూడా అనుకూ లంగా ఉండటంతో



రైతులు సంతోషంగా ఉన్న సమయంలో ఊహించని విధంగా వర్షాలు రావడంతో వరి నేలకొరగడంతో వరి కోతలవ్యయం కూడా పెరిగింది. దీంతో రైతులు వరి కోతల కోసం ఎక్కువ డబ్బులు చెల్లించాల్సి రావడం, అలాగే వర్షాలు పడుతుండటంతో కోతలు త్వరితగతిన పూర్తి చేసుకో వాలని ఎక్కువ మొత్తం చెల్లిస్తూ వరి కోత యంత్రాల ద్వారా పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. చాలాచోట్ల వాతావరణ పరిస్థితుల వల్ల వరి కోత య ంత్రాలకు డిమాండ్ పెరగడంతో అనేక మంది రైతులకు వరి కోత యంత్రాలు అందుబాటులో లేకుండా ఇబ్బ ందులు పడుతున్న పరిస్థితి

# గూడూరు టోల్గేట్ వద్ద 150 కిలోల గంజాయి పట్టివేత

## -డ్రైవర్ అరెస్ట్, కారు స్వాధీనం

భువనగిరి ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి నుండి మహారాష్ట్రకు కారులో 150 కిలోల గంజాయి ప్యాకెట్లను సరఫరా చేస్తున్న కారును బీబీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. డిసిపి రాజేష్ చంద్ర విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను వెల్లడించారు. జనరల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వాహనాల తనిఖీలో భాగంగా బీబీనగర్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు గూడూరు టోల్గేట్ వద్ద శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా తప్పుడు రిజిస్ట్రేషన్ గల ఎంహెచ్ఐ 2 జిఆర్ 711 నెంబరు గల కారు భువనగిరి నుండి హైదరాబాద్ వైపు వెళుతుండగా పోలీసులు అనుమానంతో తనిఖీ చేశారు.

తనిఖీలలో కారులో అక్రమంగా సరఫరా అవుతున్న 150 కిలోల గంజాయి పొట్లాలు




లభ్యమయ్యాయని డిసిపి వెల్లడించచారు. ఈ నేపథ్యంలో పోలీసులు డ్రైవర్ మహ్మద్ మహబూబ్‌ను అదుపులోకి తీసుకొని బీబీనగర్ తహసిల్దార్ పంచనామ చేయగా గంజాయి ప్యాకెట్లను, కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కారు డ్రైవర్‌ను పోలీసులు విచారించగా రాజమండ్రిలో ఉండే రఘువీర్ రాయితో పరిచయం ఏర్పడ్డ కారణంగా గంజాయిని మహారాష్ట్రకు సరఫరా చేసి సాగర్ అనే వ్యక్తికి అందజేయాలని కోరిన నేపథ్యంలో గతంలో మూడు సార్లు సరఫరా చేసినట్లు డ్రైవర్ వెల్లడించారు. సరుకు చేర్చిన వెంటనే రూ.25వేలు తనకు ఇచ్చేవాడని, ఆక్రమంలోనే నాలుగోవ ట్రిప్పు ఉన్నది రమ్మని సమాచారం చేసిన నేపథ్యంలో రాజోలుకి వెళ్ళి గంజాయి ప్యాకెట్లను కారులో వేసుకొని మహారాష్ట్రకు వెళుతున్నానని డ్రైవర్ వివరించాడని డిసిపి తెలిపారు. బీబీనగర్ ఎస్ఐ అతని బృందాన్ని డిసిపి ప్రశంసించారు.




## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకుండు



ఇల్లందు,అర్బన్,నవంబర17, ప్రభాతవార్త:

పట్టణం,మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకుడు హరికిషోర్ 24 ఇంక్లైన్,విజయలక్ష్మినగర్,తిలక్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్‌కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వద్ద నీటి,విద్యుత్,మరుగుదొడ్లు,ఫర్నీచర్ వంటి సదుపాయలు ఉన్నాయలేదని స్వయంగాఆయన పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రాల్లో స్త్రీ ,పురుషులకు పోలింగ్ కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాల్సి అవసరం ఉందన్నారు.గత ఏడాదికంటే ఈ సారి ఓటు బ్యాంక్‌ను పెంచాలని అధికారులకు సూచించారు.ఇందుకోసం ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిపించాలన్నారు.ఈ కార్యాక్రమంలో ఎంపీడీఓ బాలరాజు,మున్సిపల్ కమీషనర్,సెక్టార్ అధికారి,ఎంపీఓ చిరంజీవి,ఆంకుశావాలి, పంచాయతీ కార్యదర్శులు సంజీవ్‌స్మిత,తిరుపతిరావు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలిః తహసీల్దార్



హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:

ప్రజలందరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల తహసీల్దార్ జయశ్రీ సూచించారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో ఓటర్ స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునే విదంగా చైతన్య పరచాలన్నారు. ముఖ్యంగా యువకులు, పట్టణ ప్రాంతంలో ఉన్న వ్యక్తులు తప్పని సరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాల్ సిబ్బంది అక్బర్, ఓటర్లు కాకునూరి అయ్యప్పరెడ్డి, వడ్డే శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో నాగులచవితి వేడుకలు

కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కామేపల్లిలో నాగులచవితి పండుగను సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్దలతో శుక్రవారం నిర్వహించారు. కార్తీకమాసంలో నాగులచవితి పండుగ సందర్బంగా భక్తులు స్థానిక చారిత్రాత్మక శివాలయం ఆవరణంలో భక్తి శ్రద్దలతో పుట్టకు పాలు పోసి కొబ్బరికాయలు చొట్టి పసుపు, కుంకుమ, నైవేద్యాలతో పూజలు నిర్వహించుకున్నారు.మొక్కులు కూడా చెల్లించుకున్నారు. మహిళలు,భక్తులు విరివిగా పాల్గొన్నారు.

# అమెజాన్ ప్రోగ్రాంను పరిశీలించిన ఎపివో డేవిడ్ రాజు

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*
తెలంగాణలోని అన్ని ఆశ్రమ, గిరిజన పాఠశాలల్లో గిరిజన విద్యార్థులను కంప్యూటర్ విద్యపై ఆసక్తికనబరిచేలా వారిలో ఉన్న ప్రతిభకు పదునుపట్టేలా చేసే ప్రయత్నంలో అమేజాన్ సంస్థ తో రూపొందించబడిన నూతన కంప్యూటర్ విద్యావ్యవస్థను శుక్రవారం ఐటిడిఏ ఎపివో డేవిడ్ రాజు పరిశీలించారు. మండ లంలోని పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో గత ఏడాది విద్యాసంవత్సరం నుండి ఆరంభమైన కంప్యూటర్ కోడింగ్ విద్యావిధానాన్ని ఆయన ప్రత్యేక శ్రద్ధతో పరిశీలన చేశారు. గిరిజన విద్యార్థు లుకు కంప్యూటర్ విద్య ఏవిధంగా అందిస్తు న్నారో, దాని వలన విద్యార్థులకు ఎంతమేరకు ఉపయోగకరంగా ఉందో మొదలైన అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాలలో ఉన్న అతి చిన్న లెక్కలను కూడా సునాయాసనంగా కంప్యూటర్ విద్యతో నేర్చుకోగలుగుతున్నామని, ఇంగ్లీస్, తెలుగు, లెక్కలు సబ్జెక్టులలో విద్యార్థులు సులభంగా



అభ్యసిస్తున్నారని ,ఈ విద్యాకోర్సు వలన గిరిజన విద్యార్థులు ప్రతిభావంతులుగా తయారుకాగలు తున్నారని అమేజాన్ శిక్ష ఐసిటి గంగాధర భావన వివరించారు. దానితో ఎపివో సంతృప్తి వ్యక్తం చేశారు. కానీ ఇందుకు సంబంధించిన మైలిక వసతుల కల్పనలో పాఠశాలల ఉపాధ్యాయులు కొందరు సహకరించవడంలేదని, సరైన సమయంలో విద్యార్థులను కంప్యూటర్ క్లాసులకు వెళ్ళకుండా టైమ్‌టేబుల్ ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని ఆవేదన చెందారు. మళ్ళీ ఇదే సమస్య రిపీట్ ఐతే పరిణామాలు ఉంటాయని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికితెలిపారు. కంప్యూటర్ విద్యను ప్రోత్స హించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## భక్తి ప్రపక్తులతో నాగులచవితి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త*
నాగులచవితి పర్వదినాన్ని అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శుక్రవారం భక్తులు భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపుకున్నారు. దీంతో పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ క్రమంలో భక్తులు తలస్నానాలు ఆచరించి నాగేంద్రస్వామి ప్రీతిపాత్రమైన ఆవుపాలు, గ్రుడ్డు, ఇతర ప్రసాదాలను తయారు చేసి పుట్టల వద్దకు చేరుకున్నారు. కాగా పలువురు పుట్టల వద్ద బాణసంచా కాల్చారు. ఈ క్రమంలో పుట్టల వద్ద పాలు పోసి పూజలు జరిపారు. స్థానిక శ్రీ శిరిడిసాయిబాబ దేవాలయం, డ్రైవర్స్ కాలన ఇతర పొలాల్లో నెలకొని ఉన్న పుట్టల వద్ద, సరిహద్దు ప్రాంతమైన జీలుగుమిల్లి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తులు నాగేంద్రునికి ప్రత్యేక పూజలు జరిపి మొక్కుబడులను చెల్లించుకున్నారు.



# ఎన్నికల సెక్టార్ అధికారులకు శిక్షణ

## పర్యవేక్షించిన అబ్జర్వర్ గణేష్

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నియోజకవర్గంలోని ఎన్నికల సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ సాధారణ ఎన్నికల అబ్జర్వర్ గణేష్ ఐఎస్ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఎన్నికల సిబ్బందికి జరుగుతున్న బ్యాలెట్ పేపర్ అమర్చుటపై అవగాహన కల్పించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి



ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు.

బూత్‌లను తనిఖీ చేసిన అబ్జర్వర్:
మండల పరిధిలోని నారంవారిగూడెం, అచ్యుతాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను అబ్జర్వర్ గణేష్ ఐఎస్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ క్రమంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు



పడకుండా చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. అన్ని వసతులు ఉండే విధంగా చూడాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కుటుంబ పాలనను అంతం చేయాలి

*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*
కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే వారి వారి కుటుంబాల అభివృద్ధికి పాటుపడతారని ఏ మాత్రం అభివృద్ధి చేయరని కేంద్ర ఐటి మరియు సాంకేతిక శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో శుక్రవారం నాడు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత లిక్కర్ మాఫియా భూ దందాలు పేపర్ లీకేజీలతో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. గతంలో రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో ప్రజలు బిజెపికి ఓటు వేయనప్పటికి ఈ ప్రాంత అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఈ నియోజకవర్గంలో సుమారు వెయ్యి కిలోమీటర్ల పరిధి వరకు



జాతీయ రహదారులు నిర్మించి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలిస్తే కేంద్ర ప్రభుత్వం సహకారంతో వేగంగా అభివృద్ధికి బాటలు వేస్తామని చెప్పారు. రాష్ట్రంలో బిజెపి గెలిస్తే అవినీతిపరుల భరతం పడతామని అన్నారు. బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ స్థానికుడైన నేను ఈ ప్రాంతం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు అండగా ఉంటానని ప్రతి ఏటా ప్రైవేట్ ఉద్యోగాలు సృష్టించే వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తానని చెప్పారు. ఈ ప్రాంతంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతిపై ఇసుక ధాన్యం కొనుగోలు అక్రమాలు భూ దందాలపై విచారణ జరిపిస్తానని చెప్పారు. నియోజకవర్గంలోని స్థానిక మండల కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడంలో ముందుంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే ఇద్దరు ఒకటేనని మళ్లీ మన మీద అధికార యంత్రాంగం సవారీ చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.




## పామాయిల్ పంటలకు మద్దతుధర కల్పిస్తాం



*దమ్మపేట రూరల్,నవంబర్ 17 ప్రభాతవార్త :*
పామాయిల్ రైతులకు మద్దతు ధర అందించి పామాయిల్ రైతులను ఆర్థికంగా ఆధుకుంటామని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఉప్పల వెంకటరమణ మీడియా సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలోని రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు రావ జోగేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఈ అశ్వారావుపేట నియోజకవర్గంలో అత్యధిక శాతం రైతులు పామాయిల్, నర్సరీ మొక్కల పెంపకం పైనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. నర్సరీలకు 7 గంటల పాటు ఉచిత విద్యుత్ ఏర్పాటు చేస్తామని, పామాయిల్ రైతులకు మద్దతు ధరతో పాటుగా ఫ్యాక్టరీలలో మౌలికవసతులు కూడా సమకూరుస్తామని అన్నారు. రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని రైతులు ఆధరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు,ఉపసర్పంచ్ దారా యుగంధర్, యువనాయకులు పైడి సాయికుమార్, దొడ్డా రమేష్, గాజుబోయిన ఏసుబాబు తదితరులు ఉన్నారు.

## వైభవంగా ప్రతిష్ఠా వేడుకలు



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త:*
పట్టణ సమీప వడ్డెరబజారులో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ, శిఖర ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంబమయ్యాయి. ఈ క్రమంలో అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహావచనం, పంచగవ్యప్రాసన, అఖండస్థాపన, దీక్షాధారణ, గోపూజ, సాయంత్రం అగ్నిప్రతిష్ఠాపన, మూలమంత్రహోమం, జలాధివాసం, క్షీరాధివాసం కార్యక్రమాలను జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కాగా ఈనెల 19న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు వైభవోపేతంగా జరగనున్నాయని ఈ క్రమంలో ఆలయ సన్నిధిలో భక్తులు అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*అశ్వారావుపేట రూరల్, నవంబరన 17 ప్రభాతవార్త:*
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం పట్టణ సమీపంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామానికి చెందిన జి ఉమామహేశ్వరరావు (45)ద్విచక్రవాహనంపై అశ్వారావుపేట రాగా స్థానిక వ్యవసాయ



కళాశాల సమీపంలో ఎదురుగా రాలి అదుపుతప్పి ఢీ కొట్టింది. దీంతో ఉమామహేశ్వరావు అక్కడికక్కడే మరణించాడు. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

# వైరా రిజర్వాయర్‌కు సాగర్ జలాలు విడుదలకు అధికారులు హామీ



**వైరా,నవంబర్17,ప్రభాతవార్త:**
వైరా రిజర్వాయర్ సాగర్ జలాలు విడుదల చేసి ఆయకట్టు పరిధిలో 20వేల ఎకరాల్లో పంటలు కాపాడాలని శనివారం వైరా ఐబిడిఈ కార్యాలయం వద్ద రైతులు మహాధర్నా 20 నుంచి రైతుదీక్ష తాత్కాలికంగా విరమణ చేసినట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. శుక్రవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్30న వైరాలో స్థానిక అధికారులకు, అక్టోబర్31న జిల్లా కలెక్టర్ కార్యాలయం వదనద రైతులు ఆందోళన నిర్వహించి ఆయకట్టు పరిధిలో పంటలు రక్షించే ప్రయత్నం చేయాలని వినతిపత్రాలు అందజేయడం, నవంబర్16న ఐబిడిఈ కార్యాలయం వద్ద రైతులు ఎండిపోతున్న వరి దుబ్బులతో నిరసన వ్యక్తం చేయడంతో పాటు శనివారం నుంచి రైతులు దశలవారీగా ఉద్యమానికి పిలుపునివ్వడంతో ఇరిగేషన్ ఉన్నత అధికారులు స్పందించి వైరా రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథకు ఉపయోగించిన నీటికి ప్రత్యామ్నాయంగా సాగర్ జలాలు విడుదలకు నిర్ణయం చేయడంతో శనివారం రైతులు మహా ధర్నా, సోమవారం నుంచి జరిగే రైతు నిరవధిక దీక్ష తాత్కాలికంగా విరమణ చేసినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం మిషన్ భగీరథ కోసం 14 అడుగులు నీరు నిల్వ ఉండాలనే నిబంధన రద్దు కోసం రైతు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు మాజీ ఎంపిపి బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్య దానం: ఎస్సై లోకేష్ యాదవ్





-నాగులమ్మ దేవస్థానంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ

-ఘనంగా నాగుల చవితి వేడుకలు

**మునగాల ప్రభాతవార్త:**
అన్నదానం మహా పుణ్యదానం అని ప్రతి ఒక్కరూ తమకు తోచిన స్థాయిలో ఎదుటి వారి ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ లోకేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నాగులమ్మ దేవస్థానం నందు నాగుల చవితి సందర్భంగా దేవాలయ చైర్మన్ దేవినేని శ్రీలత వారి కుమారుడు దేవినేని త్రిలోక్ చౌదరిల ఆధ్వర్యంలో 2000 మందికి నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉత్సవాలు వేడుకలు పండగలు మనకు పురాతనంగా సాంప్రదాయంగా వచ్చిన ప్రకృతి ఆనవాళ్ళని, వాటిని ప్రతి ఒక్కరు గౌరవిస్తూ సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ ముందుకు సాగాలని, దేవాలయాల నందు పండుగలు వేడుకల సందర్భంగా అన్నదానాల నిర్వహణ వల్ల ఎంతోమంది ఆకలి తీర్చిన వారం అవుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లోకేష్ వసంత దంపతులతో పాటు సీఐ సతీమణి హైమావతి, దేవాలయ చైర్మన్ దేవినేని శ్రీలత వీఆరి కుమారుడు దేవినేని త్రిలోక్ చౌదరి, నాగులమ్మ దేవాలయము నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ దేవినేని శ్రీలత వారి కుమారుడు త్రిలోక్ చౌదరి, ఎస్ఐ లోకేష్ దంపతులు, సిఐ సతీమణి హైమావతిలను ఘనంగా శాలువాతో సన్మానించారు. గింజుపల్లి సురేష్, గింజుపల్లి రమేష్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

**-నాగులమ్మ దేవస్థానం నందు వేకువజామున నుండే ప్రత్యేక పూజలు**

శుక్రవారం నాగుల చవితి పర్వదిన సందర్భంగా వేకువజామున మూడు గంటల నుండి గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున స్థానిక నాగులమ్మ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు నాగులమ్మ దేవస్థానం నందు పుట్టలో పాలు పోసి పాలు పండ్లను ప్రత్యేక నైవేద్యాలుగా నాగులమ్మకు ప్రసాదంగా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

# కలకోవ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం



**మునగాల ప్రభాతవార్త:**
శుక్రవారం కలకోవ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా సాగింది. గ్రామ ప్రజలకు పెద్దలకు మహిళలకు బిఆర్ఎస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మల్ల యాదవును అధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. కలకోవ గ్రామంలో ఈ ఐదు సంవత్సరాల్లో మలయ్య యాదవ్ నాయకత్వం గుడి బడి హాస్పిటల్ సీసీ రోడ్స్ ఎంతో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపెల్లి వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గన్నా నరసింహారావు, ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, గ్రామ రైతు సంఘం అధ్యక్షులు అమరగని వీరభద్ర గౌడ్, వార్డు మెంబర్స్ మునగలేటి వీరబాబు, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మునగలేటి నాగయ్య, కోఆప్షన్ సభ్యులు పనస వీరయ్య, మండల చిన్న సైదులు, గ్రామ పెద్దలు అనంత శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండవ వీరబాబు, యూత్ లీడర్స్ అమర్ గాని వీరబాబు, మునగలేటి శేఖర్, ముదిగొండ సైదయ్య, పనస శ్రీనివాస్, అమరన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

**వైరా,నవంబర్17,ప్రభాతవార్త:**
వైరా పట్టణంలో నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

## కెసిఆర్ ఆలోచనల నుండి పుట్టింది కాళేశ్వరం ప్రాజెక్టు

**నాగారం 17 ప్రభాతవార్త**
కెసిఆర్ ఆలోచన నుండి పుట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి, మామిడిపల్లి, ఫణిగిరి గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకప్పుడు ఏడారి లాగా ఉన్న ఈ ప్రాంతాన్ని గోదావరి జలాలతో నింపిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాకముందు తుంగతుర్తి నియోజకవర్గం ఎంతో వెనకబడి ఉందని నేడు అన్ని విధాల అభివృద్ధి చెందిందని అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేసి మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.




## ఓటర్ స్లిప్పులు పంపిణీ ప్రారంభం



**కారేపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త :**
సింగరేణి మండల వ్యాప్తంగా శుక్రవారం ఓటర్లకు సమాచార స్లిప్పులు పంపిణీ ప్రారంభించారు. మండల కేంద్రమైన కారేపల్లిలో పంచాయితీ కార్యదర్శి యాక లక్ష్మీ పర్యవేక్షణలో సిబ్బంది ఓటర్లకు ఓటర్ స్లిప్పులను అందజేశారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ.... ఓటరు స్లిప్పులు పోలింగ్ బూత్ పేరు, క్రమ సంఖ్య, పార్ట్ వివరాలు ఉంటాయన్నారు. ఓటరు సమాచార స్లిప్పు గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్పుతో పాటు, ఓటరు గైడ్, సి విజిల్ యాప్‌పై రూపిందిన కరపత్రాన్ని ఇవ్వాలన్నారు. ఎవరి ఓటరు స్లిప్పు్లు వారికే ఇవ్వాలని, రశీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు వేసే విధానం, నైతికతతో స్వేచ్ఛగా ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ యాప్ గురించి అవగాహన కల్పించి, యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా చైతన్యం తేవాలన్నారు. సి విజిల్ యాప్ బ్యానర్లు గ్రామాల్లో ప్రదర్శించాలన్నారు. ఈ సదర్భంగా గ్రామంలోని వృద్దులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. డబ్బు, మద్యం ఏలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ఓటు హక్కును న్యాయబద్దంగా వినియోగించుకోవాలని సూచించారు.

## భక్తి శ్రద్దలతో నాగులచవితి



**కారేపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త :**
నాగులచవితి పర్వదిన సందర్భంగా సింగరేని మండలంలో అనేక గ్రామాల్లో మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో నాగులచవితి పండుగ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం ఉదయం సమయంలో భారీ సంఖ్యలో మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో పుట్టలో పాలు పోయటేమే కాకుండా నైవేద్యం సమర్పించారు. నాగుల చవితి రోజు పుట్టలో పాలు పోసి, చలివిడి, చిమిలి, వడపప్పు నైవేద్యంగా నివేదించారు. నాగులచవితి రోజున నాగుదేవతలను పూజించే వారికి అష్టఐశ్యర్యాలు సిద్దిస్తాయని, నాగులచవితి రోజు పుట్టలో పాలుపోసిన తర్వాత బియ్యం రవ్వ లేదా పిండిని చుట్టూ జల్లుతారు. ఎందుకుంటే మనచుట్టూ ఉండే చిన్న చిన్న జీవులకు ఆహారంను పెట్టటం అన్నమాట. ఉదాహరణకు.... చీమలకు ఆహారంగా పెడుతున్నాం. పుట్ట నుండి మట్టి తీసుకొని ఆ మన్నును చెవులకు పెడతారు. ఎందుకంటే చెవికి సంబందించిన ఇబ్బందులు రాకూడదని నాగుల చవితి రోజు సాధారంగా ఇంట్లో ఆడవాళ్ళు ఉపవాసం ఉంటారు. ఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణు సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనం చేసే కీటకాదులను తింటే నాగదోషం ఉన్నవారు నాగులచవితి నాడు తప్పక పుట్టలో పాలు పోస్తారు. నాగదోష నివారణకై పూజలు చేస్తారు. నాగదోషాన్ని తొలగించి, సుఖసంతోషాలు ప్రసాదించమని నాగదేవతను వేడుకుంటారు.

# 21 నుంచి పోలింగ్ సిబ్బందికి రెండవ విడత శిక్షణ





**సత్తుపల్లి, నవంబర్ 17,ప్రభాతవార్త:** ఈనెల 30వ తేదీన జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు ఈనెల 21 నుండి నిర్వహించతలపెట్టినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి తెలిపారు. సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించతలపెట్టిన పీవో మరియు ఏపీవోలకు రోజుకు 200 చొప్పున శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

21, 22, 23తేదీలలో మూడు రోజుల పాటు జరగనున్న రెండవ విడత శిక్షణా కార్యక్రమంలో 600 మంది సిబ్బంది హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 5. గంటల వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నామని ఈ శిక్షణా తరగతులలో అధికారులు వేసే పోస్టల్ బ్యాలెట్‌లు ఇంటికి తీసుకెళ్లకుండా ఈ సారి ఇక్కడే బ్యాలెట్‌ను ఉపయోగించుకునే ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

**అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను కార్యాలయంలో సమర్పించాలి :**

ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఒకొక్క అభ్యర్థి రూ. 40 లక్షల వరకే ఖర్చు చేసుకోవాలని నిబంధనలు ఉన్నాయి. ఇట్టి నిబంధనల మేరకు పోటీలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు మరియు రంగంలో ఉన్న స్వతంత్రం అభ్యర్థులు సైతం తమ నామినేషన్లు వేసిన రోజు నుండి ప్రతి రోజు జరిగే ఎన్నికల ఖర్చును నిర్ణీత నమూనాలో నమోదు చేయాలని అట్టి ఖర్చుల వివరాలను సత్తుపల్లి రిటర్నింగ్ కార్యాలయానికి ఈనెల 22,27 తేదీలలో వచ్చి అబ్జర్వర్ ఖర్చుల వివరాలను పరిశీలిస్తారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి తెలిపారు. 30 జరిగే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఇచ్చిటువంటి ఓటరు స్లిప్‌లను సత్తుపల్లి పట్టణంలోని 225, 226 బూత్‌లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి పరిశీలించారు. ఆర్ఓ వెంట ఆర్ఐ నరేష్ ఉన్నారు.

# తెలుగు దేశం నేత సుధాకర్ ప్రయాణమెటో ...?

## అసెంబ్లీ ఎన్నికలకు ఆ పార్టీ దూరం

**సత్తుపల్లి, నవంబర్ 17,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు దశాబ్దాలపాటు తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగిన తెలుగుదేశం పార్టీ ఈనెలలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న శాసన సభ ఎన్నికలకు ఆ పార్టీ పోటీ చేయడం లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించడంతో నియోజకవర్గంలోని ఆ పార్టీకి చెందిన తెలుగు తమ్ముళ్లలో కలవరం నెలకొంది. ముఖ్యంగా సత్తుపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ముప్పిడి శ్యామ్ సుధాకర్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి గత ఏడాదిన్నర కాలం నుండి ఆపార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ వస్తున్నారు. స్థానికుడైన సుధాకర్ ఇంటర్, డిగ్రీ, ఉన్నత చదువులు సత్తుపల్లిలో అభ్యసించి స్థానిక కోర్టులో న్యాయవాది వృత్తిలో



ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన వ్యక్తిగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నియో జకవర్గంలో జరిగే సభలు, సమావేశాలకు హాజరయ్యేవారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికలలో దేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలనే తప నతో శక్తి వంచన లేకుండా తమ ఎస్సీ సమాజిక వర్గానికి చెందిన వారే కాక స్నేహితులను, వివిధ మండలాల్లోని గ్రామాలకు చెందిన వారితో కేడర్‌ను పెంచుకుంటూ తనకంటూ ఆ పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.ఎస్సీ సమాజిక వర్గంతో పాటు వివిధ వర్గాలకు చెందిన వారితో మరియు న్యాయవాదిగా పేరున్న సుధాకర్ ఎన్నో ఆశలు పె ట్టుకున్న తన కోరికను ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు తెలంగాణలో ఎన్నికలకు దూరమని ప్రకటించడంతో సుధాకర్ ఆశలు ఆడిఆశలయ్యాయి. ఏడాదిన్నర కాలం నుండి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పార్టీకోసం అహర్నిశలు కష్టపడుతూ వస్తున్నా సుధాకర్‌కు పార్టీ అధిష్టానం సైతం అభ్యర్థిగా పోటీ చేయడానికి సుముఖంగా ఉన్న సమయంలో ఆ పార్టీ నేత ఎన్నికలదూరం అని ప్రకటించడంతో సుధాకర్ ఆశలు ఆవిరయ్యాయి. బంధువులు, స్నేహితులతో పాటు గ్రామాలలో వివిధ వర్గాలకు చెందిన వారితో కొంత క్యాడర్‌ను ఏర్పాటు చేసుకున్న సుధాకర్‌ను అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలు మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు గాలం వేస్తున్నట్లు ప్రచారం ఉంది. ఏ పార్టీలో సుధాకర్ చేరతారో వేచి చూద్దాం.

# పుల్లయ్య బంజర్‌లో నాగుల చవితి వేడుకలు

**కల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త** నాగులచవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య





బంజర్ గ్రామపంచాయితీ పరిధిలోని శివాలయం వద్ద భక్తులు భారీ ఎత్తున పాల్గొని పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తమ పిల్లలకు చెవులు కుట్టించుట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకిత నాగరాజు దంపతులు, బందెల శాంత, మాణిక్యాలరావు దంపతులు, మల్లేశ్వరి, బాబి తదితరులు పాల్గొని పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాన్ని సుబ్రహ్మణ్యం స్వామి దర్శించుకున్నారు.

## తొలిమెట్టును పూర్తిస్థాయిలో అమలు చేయాలి

**మహబూబాబాద్ రూరల్, నవంబర్17, ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎంఈవో పూల్‌చంద్ అన్నారు. శుక్రవారం జెడ్పిహెచ్ఎస్ ఈదూలపూసపల్లిలో ఏర్పాటు చేసిన స్కూల్‌కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు నిర్వహణపై చర్చించామన్నారు. అభ్యసన ఫలితాలు, బోధనా ప్రక్రియ, గ్రంథాలయ పిరియడ్ నిర్వహణ, మాదిరిపాఠం, టిఎల్ఎం తయారి తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి స్థాయిలను నమోదు చేయాలని తెలిపారు.




## జేవీఆర్ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన

**సత్తుపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త:** [illegible] వారోత్సవాలలో భాగంగా జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తక పఠనం, దానిలో దాగిన విషయాలను, పుస్తక పఠనం వల్ల కలిగే లాభాలను, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాన్ని



విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుస్తక సం సందర్శన చేసి వాటిని పరిశీలించారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఇయర్‌బుక్స్,టెక్స్ట్ బుక్స్, తెలుగు ఆకాడమి, భారత రాజ్యాంగం, మెనోగ్రణిలు, చరిత్ర, పరిపాలనాంశాలు, భాషాశాస్త్ర పుస్తకాలను విద్యార్థులు, అధ్యాపకులు ఆసక్తిగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విభాగాధిపతి షేక్. జాన్ సాహెబ్, కమిటీ సభ్యులు రాంబాబు, మధు, రాజ్యలక్ష్మి, ఐ.కూ.ఏ.సి కో ఆర్డనేటర్ రామచంద్రావు,వైస్ ప్రిన్సిపల్ వీరన్న, అధ్యాపకులు డా. వినోద్ కుమార్, బంగారి, శ్రీనివారావు, డా. మాధవి, విజయలక్ష్మి, శ్రీధర్, షరీణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**తల్లాడ, నవంబర్ 17, ప్రభాతవార్త** తల్లాడ టౌన్ ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలకు యాక్షన్‌ప్లాన్



**మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త** రాబోయే మార్చి -2024పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలకై పాఠశాల స్థాయిలో యాక్షన్‌ప్లాన్ తయారుచేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో యాక్షన్‌ప్లాన్ తయారుచేయాలని దాని ప్రకారం వెనుకబడిన తరగతులను గుర్తించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతిరోజు వేకప్‌కాల్ చేయాలన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన అభ్యాస దీపికల ప్రకారం వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతి పాఠశాలలో 100శాతం రిజల్ట్ కొరకు ప్రణాళిక తయారుచేసి దాని ప్రకారం పాఠశాల తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఎడి రాజేశ్వర్, ఎసిజిఈ మందుల శ్రీరాములు, ఏఎంవో అజాద్‌చంద్రశేఖర్, డిసిబి సెక్రటరీ విజయ్, సుశీల, డిఎస్ఓ అప్పారావు, ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్, డిసిబి అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్ పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :

మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కుడుముల విజయభాస్కర్‌రెడ్డి కోరారు. కామేపల్లి మండలం గరిడేపల్లి పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్యార్ధుల ప్రగతిని, క్రమశిక్షణను మెచ్చుకొన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ప్రహారిగోడ నిర్మాణంను పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ ధారావత్ రాంజీ నాయక్, ఏపీవో ఏ. శ్రీరాణి, పంచాయితీ సెక్రటరీ ఎం. రాజ్‌కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొత్త రకం క్షేత్ర పరిశీలన



నేలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామంకు చెందిన రైతు మన్నె కోటేశ్వరరావుకు చెందిన వరి కొత్త రకం క్షేత్రంను శుక్రవారం నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి సందర్శించి పరిశీలించారు. బిపిటి–3082 వరి కొత్త రకం సుడిదోమ, మొగి పురుగు, అగ్గి తెగులు తట్టుకుంటాయని ఆమె చెప్పారు. ఈ రకం వరి 40 నుంచి 50 బస్తాల వరకు దిగుబడి వస్తుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఇవో దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

మహబూబాబాద్, నవంబర్17, ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వికాస తరంగిణి జిల్లా కోశాధికారి, వాసవిక్లబ్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా రీజియన్ చైర్మన్ కొండ్లె వెంకటేశ్వర్లు–వీరకుమారి దంపతులు స్థానిక నైనేపోర్షన్ సమీపంలో ఉన్న పుట్టలో పాలుపోశారు.

## ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...



కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :

మన ఓటు.... మన కామేపల్లి అనే నినాదంతో ఓటు హక్కుపై ప్రతిరోజు కామేపల్లి గ్రామ పంచాయితీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఫోటో స్టాండ్‌ను స్థానిక పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు. ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్‌ల సూచనల మేరకు పెండ్ర అనిల్‌కుమార్ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించి చైతన్య పరుస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అమూల్యమైన ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే బ్రహ్మాస్త్రమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఓటర్లు, గ్రామస్తులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఓటర్లకు ఇంటింటా ఓటుకు సంబంధించిన స్లిపులు పంపిణీ చేస్తున్నారు.

## తెలంగాణ నూర్‌భాషా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ రహీం

కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన షేక్ రహీం మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎదిగి రాష్ట్ర ప్రధాన కార్యద ర్శిగా నియమితులయ్యారు. శుక్రవారం జరిగిన సంఘ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్‌భాషా రహీం సేవలు గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ.... తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు భాషాకి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన ఈ బాధ్యతను వినమ్రతతో శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని, అలాగే నూరు భాషా సంఘం అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రహీం పాషా, ప్రధాన కార్యదర్శి సిద్దు పాషా, నగర అధ్యక్షురాలు జానీ భేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు సఖినాభి, మొగిలి సాబ్, రమణగుట్ట కాసీం, జిల్లా సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి ఎక్కడో చర్చకు సిద్దమేనా...



నేలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:

వందల కోట్ల అభివృద్ధి పనులు ఎక్కడ జరిగాయో చర్చించడానికి ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి చర్చకు సిద్దమేనా అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, మండల కాంగ్రేస్ నాయకుడు శాఖమూరి రమేష్ సవాల్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి లోని కాంగ్రేస్ అభ్యర్ధి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికల క్యాంప్ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో శాఖమూరి రమేష్ మాట్లాడుతూ కరోనా వల్ల అభివృద్ధి చేయలేక పోయానని చెప్పిన ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి రూ.800 కోట్లు నిధులు తీసుకొచ్చానని చెబుతున్నారని, వాటితో ఏం పనులు చేసారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు తప్పుడు జీవోలు తెచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. మేజర్ గ్రామ పంచాయతీకి రూ.10కోట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10లక్షలు ఇస్తానన్న ముఖ్యమంత్రి ఎక్కడ ఇచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. అయిదేళ్ళుగా ఎమ్మెల్యేగా ఉండి గతంలో మొదలు పెట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఎందుకు పూర్తి చేయలేక పోయారని ఆయన అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రేస్ అభ్యర్ధి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపొందడం ఖాయమని ఆయన చెప్పారు. మండల కాంగ్రేస్ నాయకుడు నెల్లూరి భద్రయ్య మాట్లాడుతూ కాంగ్రేస్ అభ్యర్ధి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని ఎవ్వరు ఆపలేరని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రాభోయేది కాంగ్రేస్ ప్రభుత్వమేనని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, కాంగ్రేస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, స్దానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల కాంగ్రేస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, మైసా శంకర్, రాజపుత్ర శ్రీనివాససింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు

నేలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామం నందు శుక్రవారం నాగులచవితి పర్వదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్దానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద గల పాముల పుట్టలో పాలు పోసారు. పాముల పుట్ట వద్ద పసుపు, కుంకుమ చల్లి అగర్‌బత్తిలు వెలిగించి పూజలు చేసారు. అలాగే, నాగులచవితి పండుగను పురస్కరించుకుని వివిద దేవాలయాలను మహిళా భక్తులు సందర్శించి పూజలు చేసారు. దీంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

మహబూబాబాద్, ప్రభాతవార్త

మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి శివారు సోమ్లతండా గ్రామపంచాయతీకి చెందిన మాజీ ఎంపిటిసి భూక్య కళ్యాణిహరిబాబు, బిఆర్ఎస్ మహిళ మండల నాయకురాలు లకావత్ పద్మలతోపాటు 300మంది శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అభ్యర్ధి డాక్టర్ మురళినాయక్ క్యాంపు కార్యాయలంలో కాంగ్రెస్‌లోచేరగా వారికి మురళినాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లకావత్ పద్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో గత పది సంవత్సరాల నుండి చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతం కోసం ఆహర్నిశలు కృషిచేసినా ఫలితం లేదని కనీస గౌరవం కూడా ఇవ్వడంలేదని మనోవేదనకు గురై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్‌లో డబ్బులు ఉన్నవారికే పదవులు వస్తాయని పార్టీకోసం పనిచేసే వారికి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. అనంతరం డాక్టర్ మురళినాయక్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో విసుగుచెందిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కాంగ్రెస్‌లోకి వలసలు వస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరిని కంటికిరెప్పలా కాపాడుకుంటూ వారికి సముచితస్థానం కల్పిస్తామని హామి ఇచ్చారు. సమయం తక్కువ ఉన్నందున పార్టీ గెలుపుకై ప్రతి ఒక్కరు యుద్దసైనికుల్లా పనిచేసి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శంకర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు**

**25వ వార్డులో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు**



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ఇంటింటి ప్రచారంలో భాగంగా 25 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముస్తాఫా, మహలంభిల ఆధ్వర్యంలో సుమారు 100మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్ధి మురళినాయక్ సతీమణి ఉమ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానుకోటలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటిలతో మరికొన్ని పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకాలతోనే కాంగ్రెస్ గెలుపు ఖాయమైందన్నారు.

# జిల్లాకు చేరుకున్న అదనపు బ్యాలెట్ యూనిట్లు

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల భద్రత పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం,నవంబర్ 17, ప్రభాతవార్త ః
ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అదనపు బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు శుక్రవారం చేరుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్పీ కాంప్లెక్స్‌లోని ఈవిఎం గోడౌన్ వద్ద అదనపు బ్యాలెట్ యూనిట్లని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కంటెయినర్ నుండి తీసి, గోడౌన్‌లో భద్రపరిచారు. ఈ సందరనంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలోని అసెంబ్లీ నియోకవర్గాలలో పోటీ అభ్యర్థులను బట్టి అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం కాగా, ఎన్నికల సంఘం వారు 894బ్యాలెట్ యూనిట్లను పంపించినట్లు తెలిపారు. ఇట్టి బ్యాలెట్ యూనిట్లను ఫస్ట్ లెవల్ చెకింగ్ చేసిన అనంతరం ర్యాండమైజేషన్ చేపట్టి నియోజకవర్గాలకు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సీహెచ్ స్వామి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమలరావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జీఎస్ఆర్ఏ విద్యాసాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్ ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్ సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ



ప్రతినిధి జి కృష్ణ, టీడీపీ పార్టీ ప్రతినిధి కె కరుణాకర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సీనియర్ అసిస్టెంట్ హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులవండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# ప్రజాస్వామ్యం పరిరక్షణకు యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

## -స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
ప్రజాస్వామ్యం పరిరక్షించుకోవడానికి యువత నడుం బిగించి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని స్వీప్ ఆధ్వర్యంలో ఓటు వినియోగంపై యువతకు అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు హక్కు వినియోగం అవగాహనపై నోడల్ అధికారి పీ.సమ్మయ్య సహాయక నోడల్ అధికారి సీ.హెచ్.వీర్రాజు విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడుతూ .. ఓటు హక్కు ఉన్న యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు సద్వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని వారికి వివరించారు. దేశ భవిష్యత్తును పరిరక్షించేందుకు ఓటు ఎంతో అమూల్యమైందని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు వై.మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.



# 15 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం



చర్ల, ప్రభాతవార్త :
ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలో నివసించే నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లోని ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. మెరుగుదలలు తీసుకురావడానికి నిరంతరం ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ ప్రద్యుమన్‌కుమార్‌సింగ్, ద్వితీయ కమాండ్ అధికారి అయోధ్యసింగ్, ఇతర అధికారులు, మెడికల్ ఆఫీసర్ డా.నీరజ్‌పాండే, డా.కింతలి సౌమ్య-151 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ డా.తరుణ్‌మాలిక్‌లు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నిపుణులైన వైద్యులు, ఫీల్డ్ హస్పిటల్ మామేడు, ఇతర వైద్య సిబ్బందితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సత్యనారాయణపురం, ఇతర సివిల్ ఆర్థోపెడిక్స్, గైనకాలజీ సమక్షంలో శుక్రవారం అత్యంత నక్సల్ ప్రభావిత ప్రాంతమైన పామేడులో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వయస్సు, లింగ తారతమ్యం లేకుండా ఉచిత వైద్యసంప్రదింపులు, పరీక్షలు, వివిధ రకాల వ్యాధులకు అనుగుణంగా మందులు, పరికరాలు అందించబడ్డాయి. మహిళల కోసం ప్రత్యేక వైద్యం ఏర్పాట్లు చేసి వారికి శానిటరీ న్యాప్‌కిన్ ప్యాడ్‌లు, న్యాప్‌కిన్‌లను పంపిణీ చేశారు. ఈ ఆరోగ్య శిభిరంలో ధర్మవరం పామేడు టేక్లేర్ జరపల్లి, లక్ష్మీనగరం తదితర గ్రామాలకు చెందిన వందలాది మంది ఉచిత ఆరోగ్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# భద్రాద్రి రామయ్య దేవస్థానంలో ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:
భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం అంతరాలయంలోని మూల మూర్తులు శుక్రవారం స్వర్ణకవచ్చాదారులై భక్తులకి దర్శనమిచ్చారు. గర్భగుడిలో స్వామివారికి సుప్రభాతసేవ సేవకాలం అనంతరం ఆరాధన పూజలు చేసారు. అనంతరం బేడా మండపంలో కొలువుతీరిన స్వామీవారికి కంకణ ధారణ యగ్నోపవీతధారణ అమ్మవారికి కంకణ, యొక్త్రాధారణ గావించి నిత్యాకళ్యాణ ఘట్టాన్ని శాస్త్రక్తంగా జరిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

## -నాగేంద్రున్ని పుట్టల్లో పాలు పోసిన మహిళలు

## -నాగదేవతల ఆదరణ

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం నాగుల చవితి వేడుకలు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామున మహిళలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. నాగేంద్ర స్వామి పుట్టల్లో పాలు పోసారు. పండ్లు, పాలు నైవేద్యంగా సమర్పించారు. నాగ దేవతలను ఆరదించారు. కార్తీక మాసంలో నాగుల చవితి వస్తున్నందున ఎంతో భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ నాగేంద్రుని పుట్టల్లో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాల్లో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. ఆలయ అర్చకులు నాగుల చవితి ప్రాధాన్యతను తెలియజేశారు. పలు దేవాలయాల్లో మేలికలతో ఉన్న నాగేంద్రున్ని విగ్రహాలను పూజించారు. నాగుల చవితి రోజు నాగేంద్రుని శివ భావంతో అర్పిస్తే సౌభాగ్యవంతులు అవుతారని, సర్వ రోగలు పోతాయని భక్తుల నమ్మకం. ఈ క్రమంలోనే అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. విష సర్ప పుట్టలను ఆరదించి, పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విష సర్పం కూడా స్వేతత్వం పొంది అందరి హృదయలలో నివాసించే శ్రీ మహావిష్ణువుకు చల్లని ఆదిశేషువుగా మారి శేషాపనుపుగా మారాలని కోరికతో చేసేదే నాగులచవితి. తీర్థ ప్రసాదాల వితరణతో కార్యక్రమాలు ముగిసాయి.